Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు
rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 150 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)
శనివారం, 20 - 12 - 2025
94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## మోదీ, రాజ్‌నాథ్, ప్రియాంక కలిసి ఫొటో.. టీ పార్టీలో సరదా ముచ్చట్లు



**న్యూఢిల్లీ:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య జరిగాయి. ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరపున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమా వేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశంలో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునేవారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి.

**విపక్షాల హాజరుకు కారణం ఏమిటంటే?**

విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయపడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరు కావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

## తిరుపతికి గోల్డ్, భీమవరానికి సిల్వర్ అవార్డులు.. ఎందుకంటే..



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపాలిటీలకు ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు–2025లను కూటమి సర్కార్ ప్రకటించింది. తిరుపతి మున్సిపాలిటీకి గోల్డ్ అవార్డు, భీమవరం మున్సిపాలిటీకి సిల్వర్ అవార్డులు దక్కాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీలకు ఈ అవార్డులు ప్రకటించగా.. తిరుపతి మొదటి స్థానం, భీమవరం మున్సిపాలిటీ రెండో స్థానం సొంతం చేసుకున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్‌లో విద్యుత్ వినియోగం, ఆదా చేయడంలో కృషి చేసిన మున్సిపాలిటీలకు ఈ అవార్డులు లభించాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు–2025లోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తా చాటింది. గ్రూప్ –11 విభాగంలో మొదటి స్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుంది. వరసగా నాలుగో ఏడాది సైతం జాతీయ ఇంధన సంరక్షణ అవార్డును సాధించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సహా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్తు రంగంలో ఏపీ సాధిస్తున్న పురోగతి, విద్యుత్తు ఆదాలో రాష్ట్రం సాధించిన విజయాల్లో సీఎం చంద్రబాబు నాయుడు దూర దృష్టి, విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారం ఎంతో ఉందని ఈ సందర్భంగా ఆయన కీర్తించారు. కాగా, జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా గత ఆదివారం నాడు ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును రాష్ట్రం తరపున ఎస్పీడీసీఎల్ సీఎండీ ఎల్.శివ శంకర్ అందుకున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవాడలో శనివారం నాడు జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆయా మున్సిపల్ కమిషనర్లు అవార్డులు అందుకోనున్నారు.

## రాజమండ్రిలో ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి లోకేష్



**రాజమహేంద్రవరం, (రాజధాని వార్తలు):** ఆర్ట్స్ కాలేజీలో కార్యక్రమం అనంతరం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రాజమండ్రిలోని ఆదికవి నన్నయ్య యూనివర్సిటీని సందర్శించారు. యూనివర్సిటీలో రూ.34 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మూడు భవనాలను లాంఛనగా ప్రారంభించారు. ముందుగా యూనివర్సిటీ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంజీరా బ్లాక్ పేరుతో నూతనంగా నిర్మించిన ఎగ్జామినేషన్ బిల్డింగ్, గౌతమి బ్లాక్ పేరుతో నిర్మించిన కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఇంద్రావతి బ్లాక్ పేరుతో నిర్మించిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ వై.మేఘా స్వరూప్, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎస్. ప్రసన్న శ్రీ, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.జ్యోతిర్మయి, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయ నిర్మల, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఎడ్యుకేషన్ విభాగం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ అవార్డుతో జగన్ కడుపు మంట మరింత పెరిగింది : దేవినేని



**అమరావతి, (రాజధాని వార్తలు):** శాసనసభకు వెళ్లి ప్రశ్నించలేని జగన్...ఇవాళ లోక్ భవన్ ముందు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో వైసీపీ ఎంపీలు చేసే నాటకాలు ఏంటో.. గల్లీలో జగన్ అబద్ధాలు ఏంటో అర్థం కావడం లేదన్నారు. మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలోనే నిర్మిస్తే బాగుంటుందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పేర్కొందని తెలిపారు. వైసీపీ ఎంపీ గురుమూర్తి పీపీపీ విధానానికి అనుకూలంగా సంతకం చేశారని.. వైవీ సుబ్బారెడ్డి, మిగతా వైసీపీ ఎంపీలకు కేంద్ర ప్రభుత్వమే మొట్టికాయలు పెట్టిందని అన్నారు. పార్లమెంటరీ స్థాయి సంఘం, నీతి ఆయోగ్, న్యాయస్థానాలు సైతం పీపీపీ విధానం మేలని చెబుతున్నాయని తెలిపారు. పీపీపీ విధానంలో వైద్య కాలేజీలను పూర్తి చేసి వేల మంది పేద విద్యార్థులకు వైద్య విద్య, పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తామని స్పష్టం చేశారు. ఆరోగ్య శ్రీ, 108,104 వ్యవస్థలు పీపీపీ విధానం ద్వారా నడపలేదా జగన్ అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 6000 కోట్లు ఖర్చు చేశామని.. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.1000 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. రుషికొండను బోడి గుండు చేసి రూ.463 కోట్లు ఖర్చు చేశారని.. నిన్న ప్రెస్ మీట్‌లో రూ.230 కోట్లు ఖర్చు చేసినట్లు జగన్ అంటున్నారని మండిపడ్డారు. కేంద్ర క్యాబినెట్‌లో యోగాంధ్ర గురించి ప్రధాని మోదీ మెచ్చుకున్నారని.. ఈవెంట్ ఖర్చు రూ.60 కోట్లు.. దానిపై కూడా జగన్ అసత్యాలు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. పులివెందుల మెడికల్ కాలేజీకి రూ.481 కోట్లు ఖర్చు చేసిన జగన్.. పాడేరు, పార్వతిపురం కాలేజీలకు ఎందుకు ఖర్చు చేయలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంగళగిరి ఎయిమ్స్‌కు 31 లక్షల ఓపీలు వచ్చాయని...వేల కొలది ఆపరేషన్లు జరిగాయన్నారు. జగన్ ఐదేళ్ల కాలంలో కేవలం 20 లక్షల ఓపీలు మాత్రమే వచ్చాయని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ఎకనామిక్ టైమ్స్ వారు ఇచ్చిన అవార్డుతో జగన్ మోహన్ రెడ్డికి కడుపు మంట మరింత పెరిగిందని... అందుకే పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని ఫైర్ అయ్యారు. టీడీపీ ప్రభుత్వ హయంలో వైద్య రంగంలో 4వ స్థానంలో ఉన్న ఏపీ రాష్ట్రాన్ని జగన్ 10వ స్థానానికి తీసుకెళ్లారని విమర్శించారు. పరకామణి కేసు చిన్నది అనడంతో దేవాలయాలు, హిందువులపై జగన్ అభిప్రాయం ఏంటో అర్థమవుతోందన్నారు. చెడ్డీల కంపెనీ పక్క రాష్ట్రాలకు తరిమేసిన జగన్ గూగుల్ తీసుకొచ్చాడనటం హాస్యాస్పదమని మాజీ మంత్రి దేవినేని ఉమా వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణకు ఇచ్చినట్టే మాకు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం : మంత్రి నిమ్మల



**న్యూఢిల్లీ :** ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు కీలక భేటీ జరిగిందని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంచి చర్చ జరిగిందన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు కేంద్ర సహకారానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారన్నారు. 2011లో జారీ చేసిన పోలవరం స్టాప్ వర్క్ ఆర్డర్‌ను శాశ్వతంగా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశామని. స్టాప్ వర్క్ ఆర్డర్ ప్రస్తుతం 2026 నవంబర్ వరకు పొడిగించారని చెప్పారు. పోలవరం రైట్, లెఫ్ట్ మెయిన్ కెనాల్స్ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంపు, అదనపు వ్యయాన్ని పోలవరం ప్రాజెక్టు ఖర్చులో చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు మంత్రి తెలిపారు. గోదావరి జలాల పంపకాలపై వెంటనే ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశామన్నారు. అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాన్ని అమలు చేయాలని కేంద్రాన్ని సీఎం కోరారన్నారు. వంశధార ట్రిబ్యునల్ 2021 తీర్పును వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. వంశధార తీర్పుతో నేరేడు బ్యారేజ్ నిర్మాణానికి అవకాశం ఉంటుందన్నారు. పోలవరం – నల్లమల సాగర్‌కు తక్షణ సాంకేతిక, ఆర్థిక అనుమతులు ఇవ్వాలని కోరామని తెలిపారు. గోదావరిలో వృథాగా సముద్రంలో కలిసిపోతున్న వరద జలాల వినియోగమే లక్ష్యమని స్పష్టం చేశారు. గత 50 ఏళ్లలో 1.53 లక్షల టీఎంసీల నీరు సముద్రంలో కలిసినట్టు వెల్లడించారు. గత 5 ఏళ్లలోనే 20,300 టీఎంసీల నీరు వృథా అయ్యిందని.. ఏటా సగటున 4,000 టీఎంసీల నీరు బంగాళాఖాతంలో కలుస్తోందని చెప్పారు. దిగువ రాష్ట్రంగా వరద నీటిని వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణలో చేపట్టిన కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టుకు ఎలా అనుమతులు ఇచ్చారో తమకు అలాగే అనుమతులు ఇవ్వాలని కోరామన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఇచ్చిన అనుమతులే ఏపీకి కూడా వర్తించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. తెలంగాణలో ఉన్న రాజకీయ విభేదాల కారణంగానే తెలంగాణ ప్రభుత్వం కేసులు వేస్తుంది తప్ప వేరే అంశం అంటూ ఏమీ లేదన్నారు. సుప్రీంకోర్టులో తాము కూడా కెవిఎట్ పిటిషన్ దాఖలు చేశామన్నారు. వృథా నీటిని వినియోగించడం జాతీయ ప్రయోజనమని వ్యాఖ్యానించారు. తెలుగు రాష్ట్రాలు రెండూ బాగుండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## బీజాపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్.. మావోయిస్ట్ మృతి



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య చోటు చేసుకుంటున్న ఎన్ కౌంటర్లలో పెద్ద ఎత్తున మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతూ ఉన్నారు. శుక్రవారం బీజాపూర్ జిల్లాలో డీఆర్‌జీ జవాన్లకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఓ మావోయిస్టు ప్రాణాలు కోల్పోయాడు. సంఘటనా స్థలం నుంచి భద్రతా దళాలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇంద్రావతి ప్రాంతంలోని అడవుల్లో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో డీఆర్‌జీ జవాన్లు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఉదయం నుంచి డీఆర్‌జీ బృందానికి, మావోయిస్టులకు మధ్య అడపాదడపా కాల్పులు జరుగుతున్నాయి. ఎదురు కాల్పుల ఘటనను ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ ధృవీకరించారు. భైరంగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ కౌంటర్ జరిగినట్లు తెలిపారు. కాగా, ఛత్తీసగఢ్‌లోని సుక్మా జిల్లా కిష్టారం అడవుల్లో మావోయిస్టులు, డీఆర్‌జీ బలగాల మధ్య గురువారం జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఒక మహిళ కూడా ఉంది. కిష్టారం అడవుల్లో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో డీఆర్‌జీ బలగాలు కూంబింగ్ చేపట్టగా ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. చనిపోయినవారు మావోయిస్టు పార్టీ కిష్టారం ఏరియా కమిటీ సభ్యులైన మడివి జోగా, సోది బండి, నుప్పో బజ్జీ (మహిళ)గా పోలీసులు గుర్తించారు.

# అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయండి

## - వీఆర్వో, వీఆర్ఏ, సర్వేయర్ల సమస్యలను పరిష్కరిస్తా : సంఘాల నేతలకు రెవెన్యూ మంత్రి అనగాని హామీ



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ వీఆర్వో అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ వి.ఆర్.ఎ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, ఏపీ గ్రామ సర్వేయర్ల అసోసియేషన్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను మంత్రి అనగాని సత్యప్రసాద్ కు వివరించారు. తమకు ప్రమోషన్లు ఇవ్వాలని మూడు సంఘాల వారు కోరారు. దీనిపై అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి అనగాని హామీ ఇచ్చారు. వీఆర్వో అసోసియేషన్ నాయకులు రవీంద్ర మాట్లాడుతూ తమకు రోజూ గ్రామ సచివాలయాలకెళ్లి హాజరు వేయించుకోవడం సమస్యగా ఉందని, తాము ఎక్కడ పనిలో ఉంటే అక్కడ నుండే హాజరు వేసే విధంగా వెసులుబాటు కల్పించాలని కోరారు. అదే విధంగా రెవిన్యూ శాఖ విధుల్లో ఉన్నప్పుడు కూడా వేరే విధులు కూడా చేయాలని గ్రామ సచివాలయాల అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, దీనివల్ల రెవెన్యూ శాఖ పనిని సరిగ్గా చేయలేకపోతున్నామని తెలిపారు. తమకు గ్రామ సచివాలయాల్లో ఒక కంప్యూటర్ ను ఏర్పాటు చేస్తే ఇక ఈ ఆఫీస్ ద్వారా మాత్రమే రోజువారీ విధులు నిర్వహిస్తామని కోరారు. సర్వేయర్ల అసోయేషన్ నాయకులు మాట్లాడుతూ తమను టెక్నికల్ పోస్టులుగా గుర్తించాలని కోరారు. ఈ అంశాలపైన రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్‌తో చర్చించి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటానని మంత్రి అనగాని వారికి హామీనిచ్చారు. అయితే వీఆర్వో, వీఆర్ఎ, సర్వేయర్లు అందరూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. అవినీతికి సంబంధించి ఆరోపణలు వస్తున్నాయని, దానికి అస్కారంగా లేకుండా పని చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం మీ దగ్గరికి వచ్చే ప్రజలను సంతృప్తి పరిచేలా పని చేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ కోరారు.

# రెండేళ్లలోనే తెలంగాణ రాష్ట్రానికి కొత్త దిశ

## - మారుతున్న కాలానికి అనుగుణంగా పనితీరు మారాలి
## - డీపీఆర్వోల వర్క్‌షాపులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం, రెండేళ్ల పాలనలోనే తెలంగాణకు స్పష్టమైన కొత్త దిశను చూపించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు ఏ మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచారో, ఆ మార్పును కేవలం రెండేళ్లలోనే ప్రజల కళ్ల ముందే నిలబెట్టామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని మీడియా అకాడమీలో జిల్లా ప్రజా సంబంధాల అధికారులతో శుక్రవారం నిర్వహించిన పునశ్చరణ తరగతులకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మేం అధికారం చేపట్టినప్పుడు తెలంగాణ అన్ని రంగాల్లో తీవ్రమైన సంక్షోభంలో ఉంది. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆ సంక్షోభం నుంచి బయటపడి, అభివృద్ధి–సంక్షేమాలను పరుగులు పెట్టిస్తున్నాం" అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదవాడికి అండగా నిలిచామని తెలిపారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వంటి ప్రతి రంగంలో ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెడుతున్నాయని అన్నారు. అయితే, ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో ప్రజల్లోకి చేరడం లేదని అన్నారు. ప్రజలకూ ప్రభుత్వానికీ వారధిగా ఉండాల్సిన ప్రజా సంబంధాల అధికారుల పాత్ర మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుత మీడియా మార్పులకు అనుగుణంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు డిజిటల్ మీడియా సమన్వయంతో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వేగంగా విస్తరిస్తున్న సోషల్ మీడియాను ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారానికి శక్తివంతమైన సాధనంగా వినియోగించాలని అన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి విజయవంతంగా అమలవుతున్న ప్రభుత్వ పథకాలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటిని ప్రజలకు చేరేలా సృజనాత్మక ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాకు సమర్థవంతమైన డీపీఆర్‌వోల ను నియమించాలని, ఇతర విభాగాలలో ఉన్నవారి డిప్యూటేషన్‌లను రద్దు చేయాలని, అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సమాచార శాఖ కమిషనర్‌ను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి,ఐడిసీ చైర్మన్ మువ్వ విజయబాబు, ఐ&పీఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్.ప్రియాంక, సీఎం సీపీఆర్వో జి. మల్హార్ తదితరులు పాల్గొన్నారు.

# కంచరపాలెంలో క్రిస్మస్ సేవా కార్యక్రమం

## - దివ్యాంగులకు రేషన్ పంపిణీ






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం కంచర పాలెం పరిధిలోని కోనేరు జోగారావు నగర్ ప్రాంతంలో కానాను పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు, పేదలు, నిరుపేదలు, అవస రంలో ఉన్నవారికి బియ్యం, నూనె, కందిపప్పు తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి పాస్టర్ వేణు డేవిడ్ పాల్ ఆహ్వానంతో పాస్టర్ సంజీవ్ కుమార్ పాల్గొని దేవుని వాక్యాన్ని పంచుకున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమంలో భాగ స్వామి కావడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. అలాగే కెనన్ టీవీ, కెనన్ చర్చ్ ద్వారా నిరంతరం సామాజిక సేవ చేస్తున్న డేవిడ్ పాల్‌ని అభినందించారు. క్రిస్మస్ సందర్భంగా మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేసిన బ్రదర్ సుందర్ మాట్లాడుతూ, బైబిల్ వాక్యమైన మిక్కిలి అల్పులైన సహోదరులలో మీరు చేసినది నాకు చేసినట్లే అనే యేసు క్రీస్తు ఉపదేశమే ఈ సేవకు ప్రేరణగా నిలిచిందని తెలిపారు. రాజకీయ నాయకులు, ఉన్నతస్థాయి వ్యక్తులు చేయలేని పనిని విశ్వాసంతో, దయతో కానాను చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్నదని ప్రశంసించారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్ రాజు మాట్లాడుతూ, దివ్యాంగుల సమస్యలపై కోనేరు వేణుగోపాల్ నిరంతరం స్పందిస్తూ ప్రభుత్వ స్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా సహకారంతోనే దివ్యాంగుల హక్కులకు న్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

సామాజిక బాధ్యత, మానవతా విలువలతో నిర్వహించిన ఈ క్రిస్మస్ సేవా కార్యక్ర మం స్థానికుల ప్రశంసలు పొందింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ పొన్నపు సమర్పణ రావు, పాస్టర్ అబ్రహం, పాస్టర్ అడ్డాల రమేష్, పాస్టర్ దానియల్, పాస్టర్ ధనరాజ్, పాస్టర్ జోసఫ్ రాజ్, గుజ్జు ధర్మారెడ్డి, మహమ్మద్ ముస్తఫా, వాసుపల్లి మంజుల, కొలుసు వినోద్, కోనేరు లత, దివ్యాంగుల టీం లీడర్ యతిరాజుల రాం బాబు, పాస్టర్ గుమ్మిడి కామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు బయో ఆధారిత ఆవిష్కరణలు కీలకం: డా. తస్లీమారిఫ్ సయ్యద్

## - యార్లగడ్డ శ్రీరాములు 22వ స్మారక ఉపన్యాసంలో ప్రకృతి ఆధారిత పరిష్కారాలపై లోతైన చర్చ




**విజయవాడ, (రాజధాని వార్తలు):** వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సమస్యలకు ప్రకృతి ఆధారిత బయో ఆవిష్కరణలే స్థిరమైన పరిష్కారమని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ ప్లాట్‌ఫామ్స్, బెంగళూరు సంచాలకులు డా.తస్లీమారిఫ్ సయ్యద్ అన్నారు. ఈ ఆవిష్కరణల ద్వారా వ్యవసాయం, పర్యావరణం, ప్రజారోగ్యాన్ని ఏకకాలంలో మెరుగుపరచవచ్చని ఆయన స్పష్టం చేసారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా), ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో, మాలక్ష్మి గ్రూప్ సహకారంతో విజయవాడలోని నోవోటెల్ హోటల్‌లో "వాతావరణ మార్పు – పర్యావరణం, ఆరోగ్యం, వ్యవసాయంపై బయో ఆధారిత ఆవిష్కరణల ప్రభావం" అనే అంశంపై శుక్రవారం యార్లగడ్డ శ్రీరాములు 22వ స్మారక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం అమరావతి వేదికగా అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కలిగిన వారితో సామాజిక బాధ్యతగా మాలక్ష్మి గ్రూప్ ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. ఈ సందర్భంగా డా.తస్లీమారిఫ్ సయ్యద్ మాట్లాడుతూ వాతావరణ మార్పు కారణంగా ఆహార భద్రతే కాక, నీటి వనరులు, మానవ ఆరోగ్యంపై ఇప్పటికే తీవ్ర ప్రభావం పడుతోందని అందోళన వ్యక్తం చేసారు. ఈ పరిస్థితులకు అడ్డుకట్ట వేసేందుకు సమాజం లోతైన సమాలోచన చేయవలసిన అవసరం ఉందన్నారు. మొక్కలు, సూక్ష్మజీవులు, సముద్రపు శైవలాలు, సహజ పదార్థాల ద్వారా రసాయనాల వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడవచ్చని వివరించారు. పంటల దిగుబడిని పెంచే సముద్రపు శైవలాలతో తయారైన బయో ఎరువులు, కాలుష్యభరిత భూమి, నీటిని శుభ్రపరిచే సూక్ష్మజీవ సాంకేతికతలు, తక్కువ ఖర్చుతో వైద్య పరీక్షలు చేసే పరికరాలు వంటి సి–క్యాంప్ మద్దతు ఉన్న ఆవిష్కరణలను గురించి ఆయన వివరించారు. భారతదేశం జీవశాస్త్ర ఆవిష్కరణల్లో ప్రపంచ స్థాయిలో ముందంజలో నిలుస్తోందని, శాస్త్రీయ పరిశోధనలను సమాజానికి ఉపయోగపడే విధంగా మార్చడంలో సి–క్యాంప్ వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యువ ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు ప్రకృతితో మమేకమై పనిచేయగలిగిన సాంకేతికతల అభివృద్ధి పట్ల శ్రద్ధ వహించాలని డా. తస్లీమారిఫ్ సయ్యద్ పిలుపునిచ్చారు. మాలక్ష్మి గ్రూప్ వ్యవస్థాపకులు యార్లగడ్డ హరిశ్ చంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, సమాజం, పర్యావరణ హితమే నూతన సాంకేతికతల లక్ష్యంగా ఉండాలన్న యర్లగడ్డ శ్రీరాములు ఆశయాలను కొనసాగించడానికే ఈ స్మారక ఉపన్యాసాల పరంపరను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. యువతలో నైతికతతో కూడిన, స్థిరమైన, సామాజిక బాధ్యత గల ఆవిష్కరణలను ప్రోత్సహించడమే మాలక్ష్మి గ్రూప్ లక్ష్యమని తెలిపారు. తొలుత యార్లగడ్డ శ్రీరాములు చిత్రపటానికి దీపప్రజ్వలన చేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మాలక్ష్మి ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ మండవ మాలక్ష్మి గ్రూప్ 20 సంవత్సరాల ప్రయాణాన్ని వివరించారు. శ్రీరాములు జీవితం, ఆయన అందించిన సేవలపై రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. శుక్రవారం నాటి మాలక్ష్మి గ్రూప్ 20వ ఫౌండేషన్ డే వేడుకల నేపధ్యంలో అతిధులు, ఆహ్వానితుల సమక్షంలో హరిశ్ చంద్ర ప్రసాద్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా) రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ ఎంఎల్‌ఎస్ దేవకుమార్ ప్రారంభోపన్యాసం చేయగా, డా.బి.పాండురంగరావు, సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, యార్లగడ్డ శ్రీరాములు సేవలు వివరిసతూ కొనసాగించవలసిన ఆయన వారసత్వాన్ని గుర్తు చేశారు. అనంతరం నిర్వహించిన ప్రశ్నోత్తర కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన షేక్ రహమతున్నీసా (బీటెక్ 9.81 జీపీఏ), ఆంధ్ర లయోలా కళాశాలకు చెందిన గుటాల అపూరూప్ (ఫిజిక్స్‌లో ఐదు సెమిస్టర్లలో 92 శాతం మార్కులు) లకు యార్లగడ్డ శ్రీరాములు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందచేసారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా) రాష్ట్ర గౌరవ కార్యదర్శి ప్రొఫెసర్ ఎ.వి. నరేష్ బాబు, విజయవాడ నగర మాజీ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్, కాట్రగడ్డ దత్తు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను రాజధాని యువత సద్వినియోగం చేసుకోవాలి



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ, అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీతో కలిసి రాజధాని ప్రాంత యువతకై ఉచిత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ఉపాధి అవకాశాలను పెంచే పలు నైపుణ్యాలను ఉచితంగా అందించేందుకు సిఆర్‌డిఏ, ఎస్ఆర్ఎం యూనివర్శిటీ కృషి చేస్తోంది. డిసెంబర్ 20 నుంచి ప్రారంభమయ్యే ఈ యొక్క ఉచిత శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత రవాణా సౌకర్యం, భోజన వసతి కల్పించబడుతోంది. అమరావతిలోని ఎస్ఆర్ఎం క్యాంపస్‌లో ఈ శిక్షణ జరుగుతోంది. ఈ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల్లో జిఎస్‌టి అసిస్టెంట్ (టాలీతో సహా), కంప్యూటర్ నెట్‌వర్క్ & స్టోరేజ్, డిఎల్ఎస్ఐ డిజైన్ ఇంజనీర్, ఎంబెడెడ్ డిజైన్ ఇంజనీర్, సైబర్ సెక్యూరిటీ, సోషల్ మీడియా అసిస్టెంట్, క్యాంపస్ రిక్రూట్ ప్రోగ్రాం (సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్), ఎంటర్‌ప్రెన్యూర్షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ వంటి ముఖ్యమైన కోర్సులలో ఉచిత శిక్షణ అందించబడుతోంది. ఈ కోర్సులలో చేరేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని తరగతులకు హాజరు కావొచ్చు. పూర్తి వివరాలకై లైవ్‌లీహుడ్ స్పెషలిస్ట్ శంకర్‌ను 9848424207 (వాట్సాప్) నెంబరులో లేదా సిఆర్డిఏ సామాజిక సంక్షేమ విభాగ గ్రూప్ డైరెక్టర్ వెలుగోటి రాములుని 8374234588 నెంబరులో సంప్రదించవచ్చని తెలియజేయడమైనది. ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో ఈ యొక్క శిక్షణ తరగతులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడతాయి. అభ్యర్థులు కింద ఇచ్చిన లింక్ ద్వారా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

# చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు హర్షం



**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మక బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు ఎంపిక కావడం ప్రతీ తెలుగువాడు గర్వించదగ్గ విషయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. ఎకనామిక్ టైమ్స్ ద్వారా ఈ అవార్డు రావడం చాలా గొప్ప విషయమని ఇందుకు నా తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో వ్యాపార అనుకూల విధానాలు, పెట్టుబడుల ఆకర్షణ, సంస్కరణల అమలుకు గాను ఎకనామిక్ టైమ్స్ ఈ అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రకటించిందని తెలియజేసారు. దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో కూడిన పాలనను అందిస్తూ, వందల కంపెనీలను రాష్ట్రానికి రప్పించడంలో చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని గంటా నూకరాజు అన్నారు.

# శ్రీశ్రీ ముత్యాలమ్మ వారి దేవస్థానంలో ముదరష్టపు పనులు చేస్తున్న ఈఓ నవీన్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని గూడూరు ఎమ్మెల్యేను కోరుకున్న ఆలయ సిబ్బంది








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆలయ పరిసరాల్లో మద్యం సేవించడం, సిబ్బందిని దుర్భాషలాడడం, మహిళల్ని అసభ్యంగా దూషించడం, జీతాలు కావాలని ఆపేయడం, మిమ్మల్ని ఉద్యోగం నుండి పీకేస్తా అనడం ఇలా ఒకటేమిటి ఈవో పాపాల చిట్టా కొండవీటి చాంతాడంత అంటున్న ఆలయ సిబ్బంది. ఈఓ నవీన్ బెదిరించడం, భయపెట్టడం నాకు ఎమ్మెల్యే అండ అని చెప్పడంతో నేరుగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌ను కలిసిన బాధితులు..న్యాయం చేస్తా ఈఓపై చర్యలు తీసుకుంటాం అన్న ఎమ్మెల్యే. గతంలో పనిచేసిన చోట కూడా నవీన్ కుమార్‌పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూడా స్పందించి ఇలాంటి వారిని దేవాదాయ శాఖ నుండి తప్పించాలని స్థానికులు ఆలయ సిబ్బంది భక్తులు కోరుతున్నారు.

తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ చిల్లకూరు మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ వారి దేవస్థానం ఉంది. ఈ దేవస్థానానికి జిల్లా ప్రజలే కాకుండా వివిధ జిల్లాలు రాష్ట్రాలు దేశాల నుండి కూడా భక్తులు వస్తూ ఉంటారు ఎంతో పవిత్రమైన ఈ పుణ్యక్షేత్రంలో ముత్యాలమ్మ వారు భక్తులకు కొంగుబంగారమై నిలుస్తుంది. ఇలాంటి పవిత్ర పుణ్యక్షేత్రానికి ఆలయ కార్యనిర్వహణ అధికారిగా పనిచేస్తున్న నవీన్ కుమార్ వ్యవహారం ఇప్పుడు తీవ్ర వివాదంగా మారింది. ఆలయ సిబ్బంది ఇప్పటికే అనేక దఫాలుగా నవీన్ కుమార్ తమను వేధిస్తున్నాడని బూతులు తిడుదుతున్నాడని మహిళలని కూడా చూడకుండా చెప్పలేని విధంగా అసభ్యకర రీతిలో మాట్లా డుతూ మానసికంగా బాధిస్తూ, వేధిస్తూ ఉన్నాడని జీతాలు కూడా సక్రమంగా ఇవ్వకుండా మూడు నెలలకు ఒకసారి బతిమిలాడు కుంటే కొంత జీతం ఇచ్చి మిగతాది ఆపేస్తున్నాడని మీ ఇష్టం వచ్చిన దగ్గర చెప్పుకోండి నన్ను ఏమీ పీకలేరు నాకు ఎమ్మెల్యే అండ ఉంది మిమ్మల్ని రోడ్ల మీద పడేస్తా ఉద్యోగంలో నుండి పీకేస్తా అంటూ బెదిరించడం నవీన్ కుమార్‌కు పరిపాటిగా మారిపోయిందనీ, దీంతో తీవ్ర భయాందోళనకు గురైన ఆలయ సిబ్బంది చాలా రోజుల వరకు నోరు మెదపలేకపోయామని కానీ నవీన్ కుమార్ ఆగడాలు శృతిమించడం చివరికి ఈఓ నవీన్ ఆలయ పరిసరాల్లో మద్యం సేవించడం మితిమీరిపోయిన ఆగడా లతో విసిగిపోయిన ఆలయ సిబ్బంది నేరుగా గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌ను కలిసి జరుగుతున్న వ్యవహారంపై లిఖితపూర్వకంగా వినతి పత్రం అందించారు. మీ పేరు చెప్పి మమ్మల్ని బెదిరిస్తున్నారు అని ఆలయ సిబ్బంది చెప్పగానే ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ స్పందించి వెంటనే ఆలయ ఈవోకి ఫోన్ చేసి చివాట్లు పెట్టారనీ ఆలయ సిబ్బందితో తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారనీ సిబ్బంది తెలిపారు. ఎంతో పవిత్రమైన అమ్మవారి ఆలయంలో కార్యనిర్వహణ అధికారిగా పనిచేస్తూ ఎంతో పవిత్రంగా ఉంటూ ఇటు భక్తులకు అటు ఆలయ సిబ్బం దికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఆలయ అభివృద్ధికి సమగ్రమైన చర్యలు తీసుకోవాల్సిన ఈవో అమ్మవారి ఆలయ అభివృద్ధి గురించి ఆలోచించకుండా ఆలయ సిబ్బందిపై దొరలాగా పెత్తనం చేస్తూ అపవిత్రమైన పనులు చేస్తూ ఏకంగా ఆలయ పరిసరాల్లో మద్యం సేవిస్తూ అమ్మవారి ఆలయానికి ఓ గుదిబండలా మారిన ఈవో నవీన్ కుమార్ పై ఉన్నతాధికారులు విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోకుంటే ఆలయ పవిత్రత దెబ్బతినడంతో పాటు సిబ్బంది కూడా మానసికంగా తీవ్ర వేదనలకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఇలాంటి అధికారులను దేవాదాయ శాఖ నుండి తప్పించాలనీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూడా ఇలాంటి వారిపై చర్యలు తీసుకునేలా చూడాలని స్థానిక ప్రజలు ఆలయ సిబ్బంది కోరుతున్నారు.

# మైపాడు బీచ్ సమగ్ర అభివృద్ధికి సహకరించండి

**- పరిసర జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుండి కూడా బీచ్‌కు పర్యాటకులు వస్తుంటారు - 2019-2024 కాలంలో సరైన నిర్వహణ లేక మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి - మైపాడు బీచ్‌ను పర్యావరణహితమైన, ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయండి - నెల్లూరు-మైపాడు రహదారి పూర్తి అయ్యే దశలో ఉంది - రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ వినతి - సానుకూలంగా స్పందించిన మంత్రి, మైపాడు బీచ్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని వెల్లడి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లాకు తలమానికమైన అత్యంత ప్రజాదరణ పొందిన పర్యాటక ప్రాంతం మైపాడు బీచ్ సమగ్ర అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కి విన్నవించారు. ఈ మేరకు విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మంత్రితో భేటీ అయిన ఆమె మైపాడు బీచ్ అభివృద్ధిపై సుధీర్ఘంగా చర్చించారు. ఇందుకూరుపేట మండలంలో ఉన్న మైపాడు బీచ్‌కు 2004 సంవత్సరంలో అప్పటి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైపాడు బీచ్‌లో పర్యాటక రిసార్టులు (హరిత రిసార్టులు) అభివృద్ధి చేయుటకు సుమారు ఎకరాలు 7.00 విస్తీర్ణంలో శంకుస్థాపన చేశారన్నారు. ఇందుకోసం స్థానిక గ్రామస్తుల నుండి భూమిని సేకరించి, వారికి ప్రత్యామ్నాయ భూమి కేటాయించారన్నారు. 2014 నుండి 2019 కాలంలో గౌరవనీయ కేంద్ర మంత్రి ఎం.వెంకయ్య నాయుడు మైపాడు బీచ్ పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధికి రూ.14 కోట్ల నిధులను మంజూరు చేశారనీ చెప్పారు. దాంతోపాటు, ఫుడ్ కాటేజీలు, అదనపు వసతి గృహాలు, ఫంక్షన్ హాల్, ఇతర సౌకర్యాలు కల్పించారని చెప్పారు. అప్పట్లో ఇక్కడి హరిత రిసార్టులు రాష్ట్రంలోనే రెండవ అత్యధిక ఆదాయం సాధించిన పర్యాటక కేంద్రంగా నిలిచి, స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించాయనీ వెల్లడించారు. మైపాడు బీచ్‌కు ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా మాత్రమే కాకుండా, పరిసర జిల్లాలు మరియు పొరుగు రాష్ట్రాల నుండి కూడా పర్యాటకులు వస్తుంటారనీ, అయితే 2019–2024 కాలంలో సరైన నిర్వహణ లేకపోవడం వల్ల పర్యాటక మౌలిక సదుపాయాలు తీవ్రమైన స్థాయిలో దెబ్బతిన్నాయన్నారు. 2024 నాటికి అనేక హరిత రిసార్టులు శిథిలావస్థకు చేరి, ప్రజల భద్రతకు ముప్పుగా మారాయన్నారు. సాధారణ ఎన్నికల ముందు ఈ హరిత రిసార్టులను ఒక ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించగా.. ఆ ఏజెన్సీ 6–7 హరిత రిసార్టులను స్వాధీనం చేసుకొని కూడా సరైన నిర్వహణ చేయలేదనే ఆరోపణలు ఉన్నాయన్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడం వల్ల విద్యుత్ సరఫరా నిలిపివేయబడిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయనీ, ప్రస్తుత ప్రైవేట్ ఏజెన్సీ ఒప్పందాన్ని రద్దు చేసి, సమర్థవంతమైన అప్పగించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని మంత్రికి తెలియజేశారు. ప్రస్తుతం మైపాడు బీచ్‌ను పర్యావరణహితమైన, ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు సమగ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, నెల్లూరు–మైపాడు రహదారి (33 అడుగుల వెడల్పు) దాదాపు పూర్తయ్యే దశలో ఉందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి పి4 విజన్‌కు అనుగుణంగా, సుమారు రూ.5 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయనీ చెప్పారు. అదనంగా, నీటి ఆధారిత పర్యాటక కార్యకలాపాలు, వాటర్ స్పోర్ట్స్, జలమార్గాల అభివృద్ధి, సంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేసే మౌలిక వసతుల పనులు చేపట్టబడుతున్నాయన్నారు. రహదారి ఇరువైపులా 50 చొప్పున వాణిజ్య దుకాణాల నిర్మాణం పూర్తయ్యిందనీ, ప్రైవేట్ రిసార్టుల ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయనీ, బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందేందుకు చర్యలు కొనసాగుతున్నాయనీ వెల్లడించారు.

అభివృద్ధి కార్యక్రమాలు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ఉన్నత పర్యాటక ప్రమాణాల నిర్వహణ దృష్ట్యా, మైపాడు బీచ్‌లో హరిత రిసార్టులను నిర్వహిస్తున్న ప్రస్తుత ప్రైవేట్ ఏజెన్సీతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసి, సరైన నిర్వహణ, పరిశుభ్రత మరియు ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీకి అప్పగిం చవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ విజ్ఞప్తులను పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్ మైపాడు బీచ్ సమగ్ర అభివృద్ధికి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంత్రితో భేటీలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి నాయకులు వంశీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి నిధులు కేటాయించండి

**- విడవలూరులోని ఎన్.టి.ఆర్ క్రీడా వికాస కేంద్ర నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేయండి - కొడవలూరులోని గిరిజన గురుకుల పాఠశాలలో స్టేడియం మరియు ఆటస్థలాల నిర్మాణం నేటికీ అసంపూర్తిగానే వున్నాయి - ఇందుకూరుపేట మండల కేంద్రంలోని ఎం.కె.ఆర్ హైస్కూల్ గ్రౌండ్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి 4 కోట్లు కేటాయించండి - గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడా రంగ మౌలిక సదుపాయాలు కల్పించండి - క్రీడాశాఖ మంత్రి మందిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వినతి - సానుకూలంగా స్పందించిన క్రీడాశాఖ మంత్రి క్రీడా రంగ అభివృద్ధికి హామీ**





**కోవూరు, (రాజధాని వార్తలు):** కోవూరు నియోజకవర్గంలో మినీ స్టేడియంలు, ఆట స్థలాలు నిర్మించి క్రీడా అభివృద్ధికి సహకరించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసి కోవూరు నియోజకవర్గంలో క్రీడా రంగ పురోగతి మరియు క్రీడాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యకలాపాల గురించి చర్చించారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి గతంలో మంజూరై అసంపూర్తిగా వున్న విడవలూరులో 50 లక్షల తో చేపట్టిన ఎన్.టి.ఆర్ క్రీడా వికాస కేంద్రం మరియు 20 లక్షలతో కొడవలూరులోని గిరిజన గురుకుల పాఠశాలలో స్టేడి యం, ఆట స్థలాల నిర్మాణంలో జరుతున్న జాప్యాన్ని ఆమె మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకూరుపేట మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా ఈ ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఇందుకూరు పేట మండల కేంద్రంలోని ఎం.కె.ఆర్ హైస్కూల్ ప్రాంగణంలో క్రీడా ప్రాంగణ నిర్మాణానికి అనువైన 5.70 ఎకరాల భూమి అందుబాటులో ఉందని ఆమె మంత్రికి వివరించారు. ఇందుకూరు పేట మండల కేంద్రం అనేక ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలను కలిగి ఉండటమే కాకుండా, ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో క్రీడాభి లాషులైన యువతను ఈ ప్రాంతంలో ప్రతిభావంతులైన యువ కులు ఉన్నప్పటికీ వారికి సరైన క్రీడా మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఇందుకూరుపేట మండల కేంద్రంలో క్రీడా ప్రాం గణాన్ని ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ మరియు తీరప్రాంత యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొనడానికి మరియు శారీరక దృఢ త్వాన్ని పెంపొందించుకోవడానికి ఎంతో దోహద పడుతుం దన్నారు. ఇక్కడ 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌తో పాటు బాస్కెట్ బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్, ఖో–ఖో, కబడ్డీ తదితర క్రీడల కోసం ప్రత్యేక కోర్టులు మరియు ఆటస్థలాలతో కూడిన ఒక సమగ్ర క్రీడా ప్రాంగణాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. 4 కోట్ల అంచనా వ్యయంతో రూపొందిం చిన సమగ్ర ప్రణాళిక మంత్రి రాంప్రసాద్ రెడ్డికి అందజేశారు. తన ప్రతిపాదనను పరిశీలించి, గ్రామీణ మరియు తీరప్రాంత యువతలో క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడానికి మరియు వారిలోని ప్రతిభను వెలికితీయడానికి సహకారం అందించాలని కోరారు. ఇందుకూరుపేట ఎం.కె.ఆర్. హైస్కూల్ ఆవరణలో ఈ క్రీడా ప్రాంగణ నిర్మాణానికి 4 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేసి కోవూరు నియోజకవర్గ క్రీడాభివృయిద్ధి తోడ్పడాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారితో పాటు పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి తదితరులు వున్నారు.

# ఎవరికి షాకో నేడు అర్థం అయింది : రూప్ కుమార్ యాదవ్ విమర్శలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** చట్ట ప్రకారం తాము అవిశ్వాస తీర్మానానికి నోటీసు జారీ చేసి ముందుకు వెళితే తెలుగుదేశం పార్టీకి షాక్ అనే విధంగా కొందరు వ్యవహరించారని, నేడు 53 మందిలో 42 మంది సభ్యులు నేడు హాజరయ్యారని దీనిని చూస్తుంటేనే ఎవరికి షాకో అర్థమవుతుందని ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం అద్భుతమైన కాంబినేషన్ ఉందని మంత్రి నారాయణ ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉంటూ పెద్ద ఎత్తున నిధులు తీసుకొని వస్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉంటూ అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు.

# సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీకి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి గురువారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆహ్వానం పలికారు. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సీఎంకి ఎంపీ వేమిరెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీని సీఎం చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు.

# సంపాదకీయం

## హే రామ్ పని హక్కు పాలకుల దయా

ఇది భారతీయ ప్రజాస్వామ్యానికి పాడు కాలం. మరీ ముఖ్యంగా గ్రామీణ పేదలకు చెడురోజులు దాపురించాయి. 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం' (క్లుప్తంగా ఉపాధి హామీ) స్థానంలో మోదీ ప్రభుత్వం 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్)' (క్లుప్తంగా జీ రామ్ జీ) బిల్లును ప్రవేశపెట్టింది. ఈ కొత్త బిల్లు, చట్టబద్ధమైన పనిహక్కును కేంద్ర ప్రభుత్వ సంకల్పంపై ఆధారపడ్డ ఒక విచక్షణాయుతమైన సహాయంగా తగ్గించివేసింది. హక్కు ఆధారిత పథకంను కూల్చివేసి దాని స్థానంలో నియంత్రిత ఉపాధి పథకాన్ని ప్రతిపాదించింది. రాజ్యాంగ విలువలు అయిన హుందా, జీవనోపాధి భద్రత, వికేంద్రీకరణను నిర్ణయాత్మకంగా కుదించి వేసింది. మహాత్మాగాంధీ మరొకసారి ఒక గాడ్సే చేతుల్లో ప్రతీకాత్మకంగా హతమయ్యారు. చట్టబద్ధమైన ప్రజల హక్కును రూపుమాపి ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించే, నిర్వహించే పథకాన్ని ప్రవేశపెట్టడం యాదృచ్ఛిక పరిణామం కానేకాదు. 'ఉపాధి హామీ' పట్ల చాలా కాలంగా చూపుతున్న వ్యతిరేకతకు పరాకాష్ఠ జీ రామ్ జీ బిల్లు. ఈ వ్యతిరేకత 2014లోనే వ్యక్తమయింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే పార్లమెంటులో 'ఒక మహా వైఫల్యం'గా 'ఉపాధి హామీ'ని కొట్టివేశారు. తదాది కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ, లబ్ధిదారులకు వేతనాల చెల్లింపును జాప్యం చేస్తూ, టెక్నోక్రాటిక్ నియంత్రణలు విధిస్తూ ఇత్యాది చర్యలతో ఆ సంక్షేమ పథకాన్ని క్రమంగా నిరర్థకం చేస్తూ వస్తోంది. డిమాండ్ ఆధారిత 'ఉపాధి హామీ' పథకాన్ని బలహీనపరిచేందుకు ఒక దశాబ్దం క్రితం ప్రారంభమైన ప్రయత్నాలు 'జీ రామ్-జీ' బిల్లుతో పరిపూర్తి అయ్యాయి, సందేహం లేదు. 'ఉపాధి హామీ' పరివర్తనాత్మక శక్తికి, గ్రామీణ జీవనంలో అది సాధించిన మౌలిక మార్పులకు నేను ప్రత్యక్ష సాక్షిని. 2 ఫిబ్రవరి 2006న అనంతపూర్ జిల్లాలో 'ఉపాధి హామీ'ని నాటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తొట్టతొలుత ప్రారంభించినప్పుడు నేను అవిభక్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా ఉన్నాను. ఉపాధిని డిమాండ్ చేసే హక్కు, సకాలంలో వేతనాల చెల్లింపును డిమాండ్ చేసే హక్కు, వేతన చెల్లింపుల్లో జాప్యం జరిగిన పక్షంలో నష్టపరిహారం కోరే హక్కు, పనుల కేటాయింపు వాటి నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే హక్కు మొదలైనవి 'ఉపాధి హామీ' చట్టంలో ప్రధానాంశాలు. ఈ హక్కులను సంపూర్ణంగా గౌరవించే వ్యవస్థాగత నిర్మాణాలకు రూపకల్పన చేయడం నా ఉద్యోగ విధులకు ఒక సవాల్ అవడమే కాకుండా ఒక పరిపూర్ణ సంతృప్తిని కల్పించిన విధ్యుక్త ధర్మ నిర్వహణ అది. ప్రారంభించిన తొలిరోజుల్లోనే ఉపాధి హామీ పథకం ప్రభావశీలత స్పష్టంగా గోచరమయింది. నాటి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలోను సామాజిక తనిఖీల వ్యవస్థీకరణ గ్రామీణ శ్రామికుల సాధికారతకు విశేషంగా దోహదం చేసింది. ఆ శ్రామికులలో అత్యధికులు పేదలు, మహిళలు. అయినా 'ఉపాధి హామీ' తమకు కల్పించిన సాధికారతతో వారు అధికారులను ప్రశ్నించారు, అవినీతిని బహిర్గతం చేశారు, జవాబుదారీతనాన్ని డిమాండ్ చేశారు. అట్టడుగు స్థాయిలో ప్రజాస్వామ్యం అపూర్వంగా అమలయింది. తత్ఫలితంగా సామాన్య పౌరులు స్థానిక పాలనా నిర్ణయాలను ప్రభావితం చేశారు. నిజమైన స్వపరిపాలనను సాధించుకున్నారు. నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి 'ఉపాధి హామీ'కి ఎటువంటి మినహాయింపులు లేని మద్దతునిచ్చారు. అన్నివిధాలా ప్రోత్సహించారు. ఎటువంటి రాజీలకు తావు లేకుండా ప్రజల హక్కులను పరిరక్షించారు. ఆ సంక్షేమ పథకం పేదల జీవితాలలో శ్రేయో వెలుగులను నిండుగా ప్రసరించేలా చేశారు. గత రెండు దశాబ్దాలలో 'ఉపాధి హామీ' తెలుగు రాష్ట్రాల గ్రామీణ జీవన పరిస్థితులను మౌలికంగా మార్చివేసింది. సామాన్యులకు జీవన భద్రత కల్పించేందుకు ఉద్దేశించిన ఈ పథకం గ్రామీణ ప్రాంతాలలో కాయకష్టంతో బతికే కుటుంబాలకు ఏటా 100 రోజుల ఉపాధి కల్పనకు హామీ పడింది. స్వల్పకాలిక వేతనాలు సమకూర్చడంతో పాటు మరెన్నో సత్ఫలితాలను సాధించింది. గ్రామీణ ఆదాయాలను పెంపొందించింది. జీవనోపాధికై పట్టణాలకు వలసపోవలసిన అగత్యాన్ని గణనీయంగా తగ్గించింది. మహిళలకు సాధికారత కల్పించింది. ఉమ్మడి ఆస్తులను సృష్టించింది. తద్వారా వ్యవసాయ సుస్థిరతకు విశేషంగా తోడ్పడింది. తాత్కాలిక నిరుద్యోగిత కాలంలో నగదు ఆదాయానికి భరోసా కల్పించిన 'ఉపాధి హామీ' లక్షలాది కుటుంబాలకు ఆదాయవనరుగా సార్థకమయింది. ఆదాయ భద్రత సమకూరడంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా లేని కాలంలో సైతం గ్రామీణ శ్రామిక జనుల వినియోగ వ్యయాలకు సుగమమార్గాన్ని కల్పించింది. పంట వైఫల్యాల వెతలను తట్టుకునే సామర్థ్యాన్ని గ్రామీణ కుటుంబాలకు కల్పించింది. ముఖ్యంగా వ్యవసాయ కార్మికులు తమ వేతనాల పెంపుదలకై భూస్వాములతో బేరమాడుకునే శక్తిని చట్టబద్ధంగా కల్పించింది. గతంలో అతి తక్కువ కూలితో శ్రమ దోపిడీకి గురైన భూ వసతి లేని పేదలు%-% భూస్వాముల ఒత్తిళ్లను తట్టుకుని నిలబడేలా చేయడంలో 'ఉపాధి హామీ' ఇచ్చిన ఆసరా అంతా ఇంతా కాదు. ఇదే ప్రధానంగా గ్రామీణ కార్మిక మార్కెట్లను పేదలకు సానుకూలంగా చేసిందనడంలో సందేహం లేదు. 'ఉపాధి హామీ' స్థానంలో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీ-రామ్-జీ వ్యవసాయ పనుల కాలంలో ఆ పథకం అమలును నిలిపి వేసింది. దీనివల్ల వేతనాల పెంపుదలకై భూ వసతిలేని వ్యవసాయ కూలీలు, మహిళా శ్రామికులు, సన్నకారు రైతులు భూస్వాములతో బేరమాడే సామర్థ్యం సన్నగిల్లింది.

# బాలికపై అఘాయిత్యం కేసు నిందితుడికి బెయిల్ రద్దు చేయాలి


### - ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా - వారం రోజుల్లో బెయిల్ రద్దు చేయకపోతే నిందితుడు బాబి ఇంటిని ముట్టడిస్తాం : ప్రజా సంఘాల హెచ్చరిక





**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం బాణాపురంలో 10 ఏళ్ల బాలికపై జరిగిన పైశాచిక అఘాయిత్యం కేసులో ప్రధాన నిందితుడు కీచక రాయపురెడ్డి సత్య వెంకట కృష్ణ (బాబీ)కి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడంపై ప్రజా సంఘాల ఐక్యవేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఐ.పోలవరం మండలం ఎమ్మార్వో కార్యాలయం వద్ద గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. ఇంతటి హేయమైన, పైశాచిక చర్యకు పాల్పడిన నిందితుడికి బెయిల్ ఇవ్వడం న్యాయానికి గొడ్డలిపెట్టుగా ప్రజా సంఘాల నేతలు అభివర్ణించారు. నిందితుడు బాబీ బెయిల్‌పై విడుదల కావడంతో బాధితురాలైన బాలిక కుటుంబం ప్రాణభయంతో తీవ్ర భయాందోళనలకు గురవుతోందని కేసు విచారణను ప్రభావితం చేసే అవకాశం నిందితుడికి దక్కుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బెయిల్ మంజూరు కావడంతో బాలిక కుటుంబానికి రక్షణ కరువైందని ప్రజా సంఘాల నేతలు ఆరోపించారు. ఇంతటి అఘాయిత్యానికి పాల్పడిన కీచక నిందితుడు బెయిల్ రద్దు చేయకపోతే వారం రోజుల్లో నిందితుడు ఇంటిని ముట్టడి స్తామని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. నిండుతుడిని కేసు నుంచి తప్పించేందుకు కొంత మంది ప్రజా ప్రతినిధులు ప్రయత్నాలు చేస్తున్నారని దీనికి ఉదాహరణ నెల రోజులలోపు బెయిల్ మంజూరు కావడమేనన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్పందించి తక్షణం బేయిల్ రద్దు చేసేలా చర్యలు చేపట్టి నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలో బాణాపురం నిర్వహించి నిందితుడు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. బాధిత కుటుంబాన్ని ఇప్పటివరకు ఏ ప్రజాప్రతినిధులు గాని అధికారులు కానీ ఎవ్వరు పట్టించుకున్న పాపన పోలేదని వారికి ప్రభుత్వం నుంచి అందాల్సినటువంటి సహకారం కూడా అందించలేదని బాధిత కుటుంబానికి ఇళ్ల స్థలం, ఇల్లు కట్టివ్వాలని బాలిక తల్లికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని దళిత, మహిళ, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ప్రజా సంఘాలు నాయకులు తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కేసు విచారణను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరితగతిన పూర్తిచేసి, నిందితుడికి కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, బాలిక చదువు మధ్యలోనే ఆగిపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి బాలికను ప్రభుత్వ ఆధీనంలో ఉన్న విద్యాసంస్థలో చేర్చాలని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంక టేశ్వరరావు, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిల్లెల్ల మనోహర్,అమలుదాసు బాబురావు, మానవ హక్కుల వేదిక రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి ఏడిది రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రవి, పిడిఎం రాష్ట్ర నాయకులు దీపాటి శివప్రసాద్, కేవీపీస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావురాష్ట్ర, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, ఐద్వా జిల్లా కార్యదర్శులు జి దైవకృప, డి ఆదిలక్ష్మి దళిత బహుజన శ్రీ శక్తి జాతీయ కార్యదర్శి కొంకి రాజమణి, ఎం శ్రీదేవి, వక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్. బలరాం, ఎం దుర్గమ్మ, నాయకులు కే.నరేంద్ర సిహెచ్. సత్యవేణి, ఎం. సుభాషిణి, టి.నాగవిజయలక్ష్మి, బి.భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ వీడిన పెంట తిరుపతిరావు



**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ మండలం జనసేన పార్టీ క్రియాశీలక నాయకుడు పెంట తిరుపతిరావు జనసేన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో గతంలో తిరుపతిరావు తెలుగుదేశం పార్టీలో ఒక చక్రం తిప్పిన సంగతి విధితమే గత ఎన్నికల్లో సాలూరు అసెంబ్లీ టిక్కెట్ విషయంలో సంధ్యారాణితో విభేదించి తేజవతికి మద్దతుగా బాహాటంగా ఎన్నికల ముందు ప్రచారం చేశారు. అధిష్టానం సంధ్యారాణికి టిక్కెట్టు ప్రకటించడంతో తిరుపతిరావు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పుడు అరకు పార్లమెంట్ అధ్యక్షురాలిగా తేజవతిని తెలుగుదేశం పార్టీ నియమించడంతో జనసేనకు పెంట తిరుపతిరావు రాజీనామా చర్చనీయాంసంగా మారింది. గతంలో పెంట తిరుపతిరావు శిష్యుడుగా పిలవబడే వ్యక్తి ఈరోజు తెలుగు దేశం పార్టీలో మండల స్థాయిలో నాయకుడుగా ఉన్నందున జనసేన పార్టీలో ఉన్నట్లయితే కూటమి పొత్తులో భాగంగా తిరిగి ఆయన శిష్యుడు వద్ద పనిచేయాల్సి ఉంటుందని భావించి ఆయన జనసేన పార్టీకి రాజీనామా చేశారు. అనేది ఒక వాదన ఏది ఏమైనా మండలంలో పెంట తిరుపతిరావుకి అంటూ మక్కువ మండలంలో ఒక బలమైన వర్గమే ఉన్నది స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ పెంట తిరుపతిరావు నిర్ణయం ఇటు కూటమి పార్టీకి పెద్ద దెబ్బ అని అనుకుంటున్నారు. మక్కువ మండలంలోని కాక సాలూరు పార్వతీపురం తదితర ప్రాంతాలలో పెంట తిరుపతిరావు పట్టు ఉందని పలువురి వాదన. ఈ సమయంలో ఆయన నిర్ణయం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా ఉంటుందని ఆయన అభిమానులు వాదన. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# పొలంబడిని సద్వినియోగం చేసుకోవాలి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు అందించేందుకు వీలుగా వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న 14 రోజుల పొలంబడి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వి మురళీధర్ పులుపునిచ్చారు. సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో రైతులకు పొలంబడి కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులను సాధించడం ఈ పొలంబడి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దానికిగానూ రైతులు సాగు పద్ధతుల్లో మెలకువలు కలిగి ఉండాలన్నారు. ఆరోగ్యకరమైన పంట, మిశ్రమ పురుగుల సంరక్షణ, ప్రతిరోజు పొలం పరిశీలన, రైతును పండితునిగా తయారు చేయుటవంటి నాలుగు సూత్రాలను రైతులు పాటించాలన్నారు. అలాగే బ్యాలెట్ పెట్టే పరీక్ష, వివిధ చీడ పురుగులు, పొలం పరిసరాల విశ్లేషణ, భాగస్వామ్య కార్యాచరణ, పరిశోధనా బృంద విన్యాసాలు, పురుగు మందులు విష ప్రభావంపై అధ్యయనం, లింగా కర్షణ, బుట్టల వినియోగం వంటి అంశాలపై పొలంబడిలో వివరించనున్నందున రైతులు పాల్గొని లాభదాయక వ్యవసాయాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ పొలంబడిలో ఎఈవోలు శాంతికమల, రూప, విఎఎలు శ్రీనివాస్, ప్రసాద్, మణికంఠ, సమన్వయ కర్త పాలచర్ల వీర్రాజు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# దాళ్వా సాగుకు నీటి ఇబ్బంది లేకుండా చర్యలు : డీసీ చైర్మన్ సత్యనారాయణ



**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్, కరప మండలం కరప, అరట్లకట్ట, గొడ్డటిపాలెం, జడ్డ బావవరం గ్రామాలకు శహపురం అక్కిరేవు నుంచి పారే కాలువల పనులు శుక్రవారం ప్రారంభిస్తామని కరప డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పుణ్యమంతుల గంగాసత్యనారాయణ (పీజీ) తెలిపారు. కరప చంద్రన్న సమావేశ మందిరంలో ఇరి గేషన్, డ్రైనేజీ అధికారులు, నీటి సంఘాల ప్రతినిధులతో డిసెంబర్ 11న ఏర్పాటు చేసిన అత్య వసర సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దాళ్వా సాగుకు ఎక్కడా నీటి ఇబ్బంది లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు ఒక్క ఎకరాకు కూడా నీటి సమస్య లేకుండా రైతులకు అందేలా కాలువల తవ్వకాలు, గుర్రపు డెక్కల తొలగింపు పనులు చేస్తున్నారు. నీటి సంఘాలు, అధికారులు సమిష్టిగా పనిచేసి సాగుకు ఎద్దడి లేకుండా చూడాలని ఎమ్మెల్యే నానాజీ జనసేన నాయకులకు ఆదేశించారు. మండల పరిధిలో పంట కాలువలు, డ్రైన్లు సరిగా లేకపోవడం ముఖ్యంగా శహపురం అక్కిరేవు నుంచి పై గ్రామాలకు నీరు ఆటంకం కలిగిస్తోందని ఆయన గుర్తు చేశారు. కొందరు నాయకులు రైతులను అడ్డుకుని యూరియా కొరత, బీడీ బారి భూములకు నీరు రాకపోవడం మీద రాజకీయాలు చేస్తున్నారని నీటి సంఘ అధ్యక్ష లు పీజీ సత్యనారాయణ ఆరోపించారు. గత ప్రభు త్వంలో ఏమి జరిగింది, ఇప్పుడు ఏమి చేస్తున్నాం, ఏమి జరుగుతోందో రైతులు అర్థం చేసుకోవాలని సూచించారు. డిఇ పి. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పంట కాలువ చింతపల్లి లాకులు నుండి 9 కిలోమీటర్లు వచ్చిన తర్వాత సహపురం వద్ద మూడు కాలువలుగా విడిపోతుందని ఒక కాలువ అరట్లకట్ట వరకు. రెండవ కాలువ జెడ్ బావారం వరకు, మూడోది కరప వైపుకు విడిపోతుందని కలవడి దగ్గర ప్రతి సంవత్సరం రెండు సంవత్సరాల నుండి నీటి ఎద్దడి ఏర్పడుతుందని అరట్లకట్ట, జెడ్ బావారం వైపు వెళ్ళు కాలువలను తవ్వకం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు బండారు మురళి, కరప మండలం వైస్ టి సి మెర్ల వీర వెంకట ప్రభాకర్ చౌదరి (చిన్నబాబు) జడ్ బావవరం సొసైటీ చైర్ పర్సన్ గంట వీరన్న చౌదరి, అరట్టకట్ల జనసేన గ్రామ అధ్యక్షులు బత్తుల సతీష్, గొడ్డట్టిపాలెం గ్రామం అధ్యక్షులు వీరమరెడ్డి ముత్యాలరావు, పంతుల సతీష్, నిమ్మకాయల సత్తిబాబు, ఏఇఎన్ గంగాభవాని మొదలగు రైతులు అధికారులు పాల్గొన్నారు.

# నాలుగు ఇసుక రీచ్‌లకు టెండర్ల ప్రక్రియ పూర్తి

### - టెండర్ల ద్వారా నాలుగు ఇసుక రీచ్‌లను ఆర్ ఎస్ ఎస్ ఇన్ఫ్రా, సుంకర ఇన్ఫ్రా, జి ఎస్ ఆర్ ఇన్ఫ్రా కంపెనీలు కైవసం



**అమలాపురం, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 4 సెమీ మేకనైజ్డ్ ఇసుక రీచులలో ఇసుక త్రవ్వకాలు, లోడింగు నిల్వ కేంద్రాలు ఏర్పాటుకు జిల్లా స్థాయి కమిటీ షీల్డ్ టెండర్లు పిలువగా ఆర్ఎస్ఆర్ ఇన్ఫ్రా, సుంకర ఇన్ఫ్రా, జిఎస్ఆర్ ఇన్ఫ్రా కంపెనీలు నాలుగు రీచ్‌లను కైవసం చేసుకున్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి తెలిపారు. ఇటీవల టెండర్ల ప్రక్రియ ప్రారంభించగా 20 మంది సీల్డ్ టెండర్లు దాఖలు చేసినట్లు జెసి టి నిశాంతి తెలిపారు. గురువారం సీల్ టెండర్లు తెరిచి పరిశీలించి నిర్ధారణ చేయగా ఆలమూరు మండలం జొన్నాడ సెమీ మెకానిజం రీచ్‌కు ఆర్ఎస్ఆర్ ఇన్ఫ్రా కంపెనీ సీల్ టెండర్‌ను దక్కించుకున్నారని, అదేవిధంగా ఆత్రేయపురం మండలం మెర్లపాలెం సెమీ మెకానైజ్డ్ రీచ్‌ను సుంకర ఇన్ఫ్రా కంపెనీ దక్కించుకోగా ఆలమూరు మండలం ఆలమూరు సెమీ మెకానైజ్డ్ రీచ్‌ను కూడా సుంకర ఇన్ఫ్రా కంపెనీ దక్కించుకుందని తెలిపారు. కపిలేశ్వరపురం సెమీ మెకానేజ్ రీచ్‌ను జి ఎస్ ఆర్ ఇన్ఫ్రా కంపెనీ సీల్డ్ టెండర్ల ద్వారా దక్కించుకున్నట్లు జెసి నిశాంతి వెల్లడించారు. ఈ సెమీ మెకానిజడ్ రీచ్ ఒక సంవత్సరం కాలం పాటు ఇసుక తవ్వకాలకుగాను గడువును విధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ కనుల శాఖ సహాయ సంచాలకులు ఎల్ వంశీధర్ రెడ్డి, డ్వామా ఏపీడి డి రాంబాబు, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు, గోదావరి హెడ్ వర్క్స్ కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్, జిల్లా సబ్ రిజిస్టర్ ఏవివి సత్యనారాయణ, ఆడిట్ అధికారి మురళీకృష్ణ, రియాల్టీ ఇన్స్పెక్టర్ పి సుజాత టెక్నికల్ అసిస్టెంట్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోపూజ, గణపతి హోమం పూజలు

### - ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్‌లు హాజరు

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం గ్రామాదేవత అయిన శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో గురువారం గణపతి హోమం పూజలు గురువారం ఘనంగా జరిగాయి. మార్గశిర మాసం, కృష్ణ పక్షం, చతుర్థి సందర్భంగా ఆలయ కార్య నిర్వహణాధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు విచ్చేసి పాల్గొన్నారు. పూజల్లో భాగంగా తొలుత ఆలయంలో గోపూజను చేపట్టారు. అనంతరం ప్రత్యేక రీతిన అలలంకరించిన గణపతికి, మరిడమ్మ అమ్మవారికి విశేష పూజలు చేపట్టారు. అలాగే లోక కళ్యాణార్థం, విఘ్నాలు తొలగి పోవా లంటూ గణపతి హోమం ఆలయ వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజల్లో ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్‌లతో పాటు కూటమి నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా వారికి ఆలయ అధికారి విజయలక్ష్మి ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు.

ఈ పూజల్లో తహసీల్దార్ సి హెచ్ వెంకటలక్ష్మి, కూటమి నాయకులు రాజా సూరిబాబు రాజు, పోలమర శెట్టి సత్తిబాబు, అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, నూనే రామారావు, దుర్గా మోహన్ రావు, ఆలయ సిబ్బంది, పండితులు, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సమంత మా ఇంటి బంగారం ఏమైంది..?




సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఒకప్పుడు తెలుగు స్టార్ హీరోలు అందరితో వరుస సినిమాలు చేసింది. ఐతే బాలీవుడ్‌లో వెబ్ సీరీస్‌లు చేయడం మొదలు పెట్టాక ఆమె తెలుగులో సినిమాలు గ్యాప్ ఇచ్చింది. తన సొంత ప్రొడక్షన్ ట్రాలాలా మూవీస్ బ్యానర్‌లో శుభం సినిమా చేసింది. ఆ సినిమాలో గెస్ట్ రోల్‌లో ఆమె ఇంప్రెస్ చేసింది. ఐతే తన రెండో ప్రొడక్షన్‌గా సమంత మా ఇంటి బంగారం సినిమా మొదలు పెట్టింది. ఐతే ఆ సినిమా ఎక్కడివరకు వచ్చిందో తెలియట్లేదు. రీసెంట్‌గానే సమంత రాజ్ నిడమోరుతో జీవితాన్ని పంచుకుంది. సో ఎలా లేదన్నా పెళ్లైన ఏడాది పాటు సినిమాల మీద అంత ఫోకస్ చేసే ఛాన్స్ ఉండదు. సమంత మా ఇంటి బంగారంలో ఆమె లీడ్ రోల్ అంతేకాదు తన ప్రొడక్షన్‌లో వస్తున్న రెండో సినిమా కాబట్టి ఎక్స్ పెక్టేషన్స్ ఉంటాయి. కానీ సమంత దాన్ని ఇప్పుడప్పుడే పూర్తి చేసేలా లేదు. మరోపక్క ఆమె సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాల మీద అంత ఆసక్తి చూపించట్లేదు. బాలీవుడ్‌లోనే వెబ్ సీరీస్‌లు, సినిమాలు చేసి కెరీర్ అక్కడే కొనసాగ్గించాలనే ప్లానింగ్‌లో ఉంది. ఐతే తెలుగు ఆడియన్స్ సమంతకు చాలా ఇష్టం. వారి కోసమే ఆమె శుభం సినిమాను ఇక్కడ చేశారు. మా ఇంటి బంగారం కూడా కాస్త లేట్ అయినా కచ్చితంగా చేస్తారన్న టాక్ వినిపిస్తుంది. ఐతే కెరీర్‌పై సమంత నెక్స్ట్ స్టెప్ ఏంటన్నది ఇంకా క్లారిటీ రాలేదు. సమంత హిందీ సీరీస్‌లతో సరిపెడుతుందా.. తెలుగులో ఇప్పటివరకు కొన్ని ఛాన్స్‌లు వచ్చినా ఆమె కాదన్నదని తెలుస్తుంది. ఐతే రాజ్‌తో పెళ్లి తర్వాత సమంత మళ్లీ తెలుగులో సినిమాలు కొనసాగిస్తుందా లేదా హిందీలోనే సీరీస్‌లతో సరిపెడుతుందా అన్నది తెలియాల్సి ఉంది. మా ఇంటి బంగారం మాత్రమే కాదు సమంత బ్యానర్ నుంచి వరుస సినిమాలు ప్లానింగ్‌లో ఉందట. సో త్వరలోనే ఆమె ఫ్యాన్స్‌కి ఒక సర్‌ప్రైజ్ ఇస్తుందని అంటున్నారు. హీరోయిన్‌గా, నిర్మాతగా సమంత రెండు బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని చూస్తున్నారు. తెలుగులో ఆమె చేస్తానంటే చాలు కానీ వరుస సినిమా ఆఫర్లు వస్తాయి. మరోపక్క నిర్మాతగా తన భర్త రాజ్‌తో కలిసి సమంత పెద్ద ప్లానింగ్‌తోనే ఉందని తెలుస్తుంది. సౌత్‌లో హ్యూజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సమంత ఇలా సినిమాలకు ఎక్కువ గ్యాప్ ఇవ్వడం ఆమె ఫ్యాన్స్‌ని హర్ట్ చేస్తుంది. తెలుగులో అనుకున్న కథలు రాకపోయినా కనీసం బాలీవుడ్‌లో అయినా ఆమె వరుస సినిమాలు చేయాలని ఫ్యాన్స్ కోరుతున్నారు.

# థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్‌పై వెంకీ మామా మాటేంటీ?



దక్షిణాదితో పాటు ఉత్తరాదిలోనూ సంచలనం సృష్టించిన మూవీ దృశ్యం. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ, సింహళ, చైనీస్ భాషల్లో రీమేక్ అయి అన్ని చోట్లా బ్లాక్ బస్టర్ హిట్ అయి బాక్సాఫీస్ వద్ద కలెక్షన్‌ల వర్షం కురిపించింది. ఇక పెకండ్ ఇన్‌స్టాల్ మెంట్ అయిన దృశ్యం 2ని తెలుగులో వెంకటేష్, హిందీలో అజయ్ దేవగన్, కన్నడలో వి.రవిచంద్రన్ నటించారు. సీక్వెల్ కూడా బ్లాక్ బస్టర్ కావడంతో ఇప్పుడు అందరి దృష్టి దృశ్యం 3పై పడింది. ఇప్పటికే మలయాళంలో సీక్వెల్ షూటింగ్‌ని మోహన్ లాల్, డైరెక్టర్ జీతూ జోసెఫ్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది ప్రథమార్థంలో దృశ్యం 3ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే మలయాళ సీక్వెల్‌కు సంబంధం లేకుండా హిందీలో అజయ్‌దేవగన్ దృశ్యం 3ని ప్రారంభించేశాడు. రైట్స్ సమస్య తలెత్తుతుందని భావించిన అజయ్ దేవ్‌గన్ తెలివిగా కొత్త కథతో ఈ థర్డ్ ఇన్‌స్టాల్‌మెంట్‌కు శ్రీకారం చుట్టాడట. మలయాళ సీక్వెల్ రిలీజ్ సమయానికి హిందీ వెర్షన్‌ని కూడా దించేయాలన్నది అజయ్ దేవ్‌గన్ ప్లాన్. దృశ్యం 3 విషయంలో మలయాళ, హిందీ రంగాల్లో ఇంతగా హడావిడీ జరుగుతుంటే తెలుగు రీమేక్ వెర్షన్‌కు సంబంధించిన మాత్రం ఎలాంటి హంగామా కనిపించకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రెండు భాగాల్లో నటించిన వెంకీ మామ థర్డ్ ఇన్‌స్టాల్ మెంట్ విషయంలో మాత్రం ఇప్పటికీ సైలెంట్ మోడ్‌లోనే ఉండటం ఏంటని అంతా ఆరా తీస్తున్నారు. వెంకటేష్ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తున్నాడు. చిరు నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారులో గెస్ట్ రోల్ చేస్తున్న వెంకీ ఇప్పటికే తన షూటింగ్ పార్ట్‌ని పూర్తి చేసుకుని త్రివిక్రమ్ మూవీకి షిఫ్ట్ అయిపోయాడు. త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వెంకీ మామ నటిస్తున్న మూవీ ఆదర్శకుటుంబం హౌస్ నంబర్ 47. దీని షూటింగ్ ప్రస్తుతం రాకెట్ స్పీడుతో జరుగుతోంది. ఏప్రిల్ కల్లా దీన్ని పూర్తి చేయాలని వెంకీ ఫుల్ ప్లానింగ్‌లో ఉన్నాడట. అయితే ఈ హడావిడిలో ఉన్న వెంకీ మామా దృశ్యం 3 రీమేక్‌కు టైమ్ ఇస్తాడా? లేదా అన్నది తెలియాల్సి ఉంది. ఒకవేళ దృశ్యం 3 రీమేక్ కోసం వెంకీ రెడీ అయినా డైరెక్టర్ జీతూ జోసెఫ్ మాత్రం ఇప్పట్లో సిద్ధంగా ఉండే అవకాశం కనిపించడం లేదు. మలయాళ వెర్షన్ పనులు పూర్తి చేస్తే గానీ తెలుగు వెర్షన్ పనులు పట్టాలెక్కవు. అంటే మలయాళ, హిందీ వెర్షన్‌లతో పోలిస్తే తెలుగు వెర్షన్ మరింత ఆలస్యం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

# యూరోపియన్ యాక్షన్ హీరోలా!



బాలీవుడ్ గ్రీక్ గాడ్ ఎవరంటే? హృతిక్ రోషన్ స్మరించుకుంటాం. అతడి కటౌట్ అలాంటింది మరి. బాలీవుడ్‌లో ఎంతమంది హీరోలున్నా హృతిక్ రోషన్ మాత్రం సంథింగ్ స్పెషల్. హృతిక్‌లో ఎన్నో యూనిక్ క్వాలిటీస్ మిగతా స్టార్ హీరోల నుంచి సపరేట్ చేస్తుంది. హృతిక్ తెర మీద కనిపిస్తే చాలు ప్రత్యేకించి నటించాల్సిన పనిలేదు. బాలీవుడ్‌లో హృతిక్ ఇమేజ్ అలాంటింది. టాలీవుడ్‌లోనూ తయారు చేస్తే అలాంటి స్టార్ ఒకరవుతాడు. అతడే ఛార్మింగ్ స్టార్ శ్రీకాంత్ తనయుడు రోషన్. హైట్ ..ఫీచర్స్, హెయిర్ స్టైల్‌లో హృతిక్ ఏ మాత్రం తగ్గడు రోషన్. జూనియర్ గ్రీక్‌నే చూసినట్లు ఉంటుంది. హృతిక్ రోషన్ పేరును చూసే శ్రీకాంత్ తనయుడిగా రోషన్ అని నామకరణం చేసాడా? అన్న సందేహం చాలా మందిలో ఉంది. తాజాగా ఛాంపియన్ సినిమా ఈవెంట్‌లో మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ సైతం రోషన్ మేకోవర్ చూసి స్టన్ అయిపోయాడు. రోషన్‌ని ఏకంగా యూరోపియన్ యాక్షన్ స్టార్‌లా ఉన్నాడంటూ ఆకాశానికి ఎత్తేసాడు. నిజంగా చరణ్ మాట వంద శాతం వాస్తవం. రోషన్ అచ్చంగా యూరోపియన్ స్టార్‌నే తలపిస్తుంటాడు. అతడి హైట్..వెయిట్... హెయిర్ స్టైల్..స్వాగ్ అన్ని రెగ్యులర్ హీరోలకు భిన్నంగా ఉంటాయి. ఓ విదేశీయుడినే చూసినట్లు ఉంటుంది. రోషన్‌తో రాజమౌళి లాంటి డైరెక్టర్ సినిమా తీస్తే అతడు? ఇంటర్నేషనల్ స్టార్ ఒక్క హిట్‌తోనే అవుతాడు. హాలీవుడ్ హీరోలనే తలదన్నుతాడు. రాజమౌళి లాంటి డైరెక్టర్ ఒక్క చూపు రోషన్ వైపు చూస్తే చాలు నిజంగా రామ్ చరణ్ అన్నట్లు యూరోపియన్ యాక్షన్ స్టార్ తెలుగు పరిశ్రమ నుంచి తయారవుతాడు. అందులో ఎలాంటి డౌట్ లేదు. రామ్ చరణ్‌లాంటి గ్లోబల్ స్టారే అంత మాట అన్నాడు అంటే చరణ్‌కి రోషన్‌ని చూడగానే కలిగిన తొలి ఫీలింగ్ అది. స్వచ్ఛంగా మనసులో నుంచి వచ్చిన మాట. కానీ ప్రాక్టికల్‌గా అది అంత ఈజీనా. హీరోని చేయాలన్నా? రాజమౌళి అతడి వైపు చూడాలన్నా? ఎన్నో ఈక్వేషన్స్ ఉంటాయి. ప్రస్తుతం రోషన్ హీరోగా ఛాంపియన్ అనే సినిమాలో నటిస్తున్నాడు. ఇదొక పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా. రోషన్ పోస్టర్లకు, ప్రచార చిత్రాలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇందులో రోషన్ మైఖేల్ సి.విలియమ్స్ అనే పాత్ర పోషిస్తున్నాడు. దర్శకుడు ప్రదీప్ అద్వైతం రోషన్‌ని న్యూ మేకోవర్‌లో అదరగొట్టాడు. ఈ కాన్సెప్ట్ గనుక కనెక్ట్ అయితే రోషన్‌కి మంచి పేరొస్తుంది. రోషన్ హీరోగా నిర్మలా కాన్వెంట్‌తో పరిచయమైన సంగతి తెలిసిందే. అనంతరం పెళ్లి సందడి అనే మరో చిత్రంలో నటించాడు. ఈ రెండు చిత్రాలు రోషన్‌కి పరిచయం వరకే పరిమితం.



# బాహుబలి లాంటి సినిమా కావాలట



రకుల్ ప్రీత్ సింగ్.. ఈ పేరు మొన్నటి వరకు టాలీవుడ్‌లో బాగా ట్రెండ్ అయ్యింది. స్టార్ హీరోలందరితో ఆడిపాడి, వరుస హిట్లతో దూసుకుపోయింది. కానీ ఈ మధ్య కాలంలో మన తెలుగు స్క్రీన్ మీద రకుల్ కనిపించడం చాలా అరుదుగా మారింది. బాలీవుడ్‌లో బిజీగా ఉన్నా, ఇక్కడ మాత్రం ఆమె ఫ్యాన్స్‌కు ఒక వెలితిగానే ఉంది. సరైన సక్సెస్ లేక, గట్టి ఆఫర్స్ రాక రకుల్ కెరీర్ గ్రాఫ్ ఇక్కడ కొంచెం డల్ అయ్యిందనే చెప్పాలి. రీసెంట్‌గా ఒక ఈవెంట్‌లో పాల్గొన్న రకుల్‌కు ఒక ఆసక్తికరమైన ప్రశ్న ఎదురైంది. మీ డ్రీమ్ రోల్ ఏంటి అని అడిగితే, ఆమె టక్కున చెప్పిన సమాధానం ఇప్పుడు వైరల్ అవుతోంది. తనకు తెలుగులో “బాహుబలి” లాంటి భారీ సినిమా పడాలని, అలాంటి ఎపిక్ సినిమాలో నటించడమే తన డ్రీమ్ రోల్ అని మనసులో మాట బయటపెట్టింది. ఆ మాట చెప్పేటప్పుడు ఆమె కళ్ళలో ఆ ఆశ స్పష్టంగా కనిపించింది. బాహుబలి సినిమా ఇండియన్ సినిమా స్థాయిని పెంచడమే కాదు, అందులో నటించిన వారికి లైఫ్ టైమ్ గుర్తింపు తెచ్చిపెట్టింది. అనుష్క, తమన్నా లాంటి హీరోయిన్స్‌కు ఆ సినిమా ఒక బెంచ్ మార్క్‌గా నిలిచిపోయింది. రకుల్ కూడా సరిగ్గా అలాంటి ఛాన్స్ కోసమే ఎదురుచూస్తోంది. రొటీన్ గ్లామర్ పాత్రలు, లవ్ స్టోరీలు కాకుండా, తనలోని నటిని పూర్తిగా బయటకు తీసే, చారిత్రాత్మక నేపథ్యం ఉన్న సినిమా చేయాలని ఆమె బలంగా కోరుకుంటోంది. ప్రస్తుతం రకుల్ లైనప్ చూస్తే ఎక్కువగా హిందీ సినిమాలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే ‘దే దే ప్యార్ దే 2’, ‘మేరే హస్బెండ్ కీ బీవీ’ వంటి బాలీవుడ్ ప్రాజెక్ట్స్‌లో నటించింది. సౌత్‌లో శంకర్ దర్శకత్వంలో కమల్ హాసన్‌తో ‘భారతీయుడు 2’లో దిశా అనే పాత్రలో కనిపించినా, అది ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు.

ఇప్పుడు ఆమె ఆశలన్నీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్‌లో ఉన్న ‘భారతీయుడు 3’ పైనే ఉన్నాయి. కానీ ఆ సినిమా ఎప్పుడు వస్తుందో సరైన క్లారిటీ లేదు. ఒకప్పుడు గోల్డెన్ లెగ్‌గా వెలుగొందిన రకుల్ కు, ఈ మధ్య కాలంలో టైమ్ అస్సలు కలిసి రావడం లేదు. చేసిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టడం, కొత్తగా తెలుగులో పెద్ద అవకాశాలు రాకపోవడం ఆమెను ఇబ్బంది పెడుతున్నాయి. టాలెంట్, గ్లామర్ రెండూ ఉన్నా, సరైన స్క్రిప్ట్ పడకపోవడమే మైనస్ అవుతోంది. అందుకే ఇప్పుడు కమర్షియల్ హిట్స్ కంటే, తన స్థాయిని పెంచే ‘బాహుబలి’ లాంటి భారీ ప్రాజెక్ట్స్ వైపు చూస్తోంది. మరి రకుల్ కోరుకున్నట్లు ఆ రేంజ్ ఆఫర్ తలుపు తడుతుందో లేదో చూడాలి.

# విక్రమ సింహపురి యూనివర్సిటీలో 'డ్రోన్ టెక్నాలజీ' ల్యాబ్ ప్రారంభం - కోర్సు కాలిబ్రేషన్‌పై విద్యార్థులకు అవగాహన



**నెల్లూరు, (రాజధాని వార్తలు):**విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (విఎస్‌యు)లో నిర్వహిస్తున్న 'డ్రోన్ టెక్నాలజీ' వర్క్‌షాప్ నాలుగవ రోజుకు చేరుకుంది. గురువారం జరిగిన కార్యక్రమంలో భాగంగా, కంప్యూటర్ సైన్స్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రోన్ టెక్నాలజీ లేబరేటరీని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు అధికారికంగా ప్రారంభించారు. ల్యాబ్ విశేషాలు: PM-USHA గ్రాంట్: ఈ లేబరేటరీ ఏర్పాటుకు 'పిఎం–ఉష' (PM-USHA) పథకం కింద నిధులు సమకూరాయి. అసెంబ్లింగ్ కిట్స్: సుమారు రూ. 2.5 లక్షల వ్యయంతో 6 సెట్ల డ్రోన్లను అసెంబ్లింగ్ చేసేందుకు అవసరమైన విడిభాగాలను ఈ ల్యాబ్‌లో అందుబాటులోకి తెచ్చారు. సమన్వయకర్త: ఈ డ్రోన్ టెక్నాలజీ ల్యాబ్‌కు ప్రొఫెసర్ అందే ప్రసాద్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు.

డ్రోన్ కాలిబ్రేషన్‌పై శిక్షణ: శిక్షణలో భాగంగా నాలుగవ రోజు విద్యార్థులకు 'డ్రోన్ కాలిబ్రేషన్' (Drone Calibration) అంశంపై ప్రత్యేక అవగాహన కల్పిం చారు. డ్రోన్ గాలిలో స్థిరంగా ఎగరడానికి, సెన్సార్లు సరిగ్గా పనిచేయడానికి కాలిబ్రేషన్ ఎంత ముఖ్యమో నిపుణులు వివరిం చారు. భవిష్యత్తు ప్రణాళికలు – నూతన కోర్సులు: ఈ సంద ర్భంగా వైస్ ఛాన్సలర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు విశ్వవిద్యాలయం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. IIITDM కర్నూలుతో జతకట్టడం: కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఇండియన్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ (IIITDM) కర్నూలుతో విఎస్‌యు త్వరలో ఒప్పందం చేసుకో నుంది. M.Sc (DT & IoT): వచ్చే విద్యా సంవత్సరం (2026–27) నుండి డ్రోన్ టెక్నాలజీ (DT) & ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT) లో కొత్తగా ఎం.ఎస్సీ కోర్సును ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో PM-USHA Activity Coordinator-cum-Organizing Secretary Prof. Ande Prasad, Registrar Dr K Suneetha, VSU College Principal Prof Ch Vijay, Co-Coordinators Dr Maligela Ussenaiah, Dr G.Vijaya Lakshmi, Prof G Vijaya Anand Kumar Babu, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు మరియు సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

# విక్రమ సింహపురి వర్సిటీలో 'పాత్ర చిత్రణ - సంభాషణ' నైపుణ్యాలపై శిక్షణ

## - ఆకట్టుకున్న సృజనాత్మక రచనల తరగతులు - మూడవ రోజు రిసోర్స్ పర్సన్‌గా హాజరైన అధ్యాపకురాలు తమన్నా





**నెల్లూరు, (రాజధాని వార్తలు):**విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (విఎస్‌యు) ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో పీఎం–ఉషా (PM-USHA) ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న 12 రోజుల "క్రియేటివ్ రైటింగ్ మరియు ప్రొఫెషనల్ కంటెంట్ డెవలప్‌మెంట్" శిక్షణా తరగతులు గురువారం నాటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా "పాత్ర చిత్రణ మరియు సంభాషణ" (Characterization & Dialogue) అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా నెల్లూరు డి.కె. ప్రభుత్వ మహిళా కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలు తమన్నా ఎస్.కె. హాజరయ్యారు. ఉదయం జరిగిన సెషన్‌లో ఆమె మాట్లాడుతూ, కథలో పాఠకులకు గుర్తుండిపోయేలా పాత్రలను ఎలా తీర్చిదిద్దాలి, సందర్భానుసారంగా సంభాషణలు ఎలా రాయాలి అనే అంశాలపై విద్యార్థులకు విపులంగా వివరించారు.

పాత్రల నేపథ్యం, వారి ప్రేరణ, కథలో వారి ప్రయాణం ఎంత ముఖ్యమో ఆమె తెలియజేశారు.

**ఉత్సాహంగా సాగిన ప్రాక్టికల్ సెషన్**

మధ్యాహ్నం జరిగిన సెషన్‌లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు స్వయంగా కల్పిత పాత్రలను సృష్టించి, వివిధ సన్నివేశాలకు సంభాషణలు రాశారు. అనంతరం 'పీర్ రివ్యూ'లో భాగంగా విద్యార్థులు జంటలుగా ఏర్పడి, తాము రాసిన సంభాషణలను 'రోల్ ప్లే' (Role-play) ద్వారా ప్రదర్శించారు. ఇది విద్యార్థులలో పరస్పర అభ్యాసానికి, విమర్శనాత్మక దృక్పథాన్ని పెంచడానికి దోహదపడింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి.ఎస్.ఎస్. భగవాన్, కో–కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.ప్రభాకర్, ఆంగ్ల శాఖ గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ బి. శామ్యూల్ మార్క్, టి.పాల్ ఆర్మ్‌స్ట్రాంగ్, వి.భాగ్య జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులలో వృత్తిపరమైన రచనా నైపుణ్యాలు పెంచడమే ఈ కోర్సు ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# పీఎం విశ్వకర్మ పథకం కింద వచ్చిన దరఖాస్తులు 21.67 లక్షలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రధాన్ మంత్రి విశ్వ కర్మ పథకం కింద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చిన 21.64 లక్షల దరఖాస్తుల్లో కేవలం 2.22 లక్షల దరఖాస్తులు మాత్రమే నమోదు అయిన మాట వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు లోక్ సభలో గురువారం పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి పలు అంశాలపై ఆరా తీశారు. ఈ పథకం సాంప్రదాయ వర్తక కళాకారులు, చేతివృత్తుల వారికి ఎలాంటి మద్దతు ఇస్తుందో తెలియజేయాలన్నారు. దరఖాస్తుదారులకు అందుబాటులో ఉన్న ప్రయోజనాలు, ఏపీ లోఈ పథకం అమలు చేసినప్పటి నుండి నమోదైన వ్యక్తులకు కలిగిన ప్రయోజనాలపై ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ప్రశ్నలకు కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభ కరండ్లజే సమాధానం ఇచ్చారు. 18 సాంప్రదాయ వృత్తుల కళాకారులు, చేతివృత్తుల వారికి తమ చేతులతో, పనిముట్లతో పనిచేసే వారికి పూర్తి స్థాయి సమగ్ర మద్దతు అందించడానికి పిఎం విశ్వకర్మ పథకం 17.09.2023న ప్రారంభించబడిందన్నారు. చేతివృత్తుల వారిని విశ్వకర్మలుగా గుర్తించడం ద్వారా వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, నైపుణ్యాల పెంపుదల, వారి సామర్థ్యం, ఉత్పాదకత, ఉత్పత్తులు మరియు సేవల నాణ్యతను మెరుగుపరచడానికి సంబంధిత అంశాల్లో తగిన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. విశ్వకర్మల డిజిటల్ సాధికారతను ప్రోత్సహించడానికి డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకాలు, బ్రాండ్ ప్రమోషన్, మార్కెటింగ్ వంటి వాటికి మద్దతు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక 15.12.2025 నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానమంత్రి విశ్వకర్మ కింద 21.67 లక్షల దరఖాస్తులు అండగా వాటిలో 2.23 లక్షల మంది లబ్ధిదారులు మూడు దశల ధృవీకరణ తర్వాత విజయవంతంగా నమోదు చేయబడ్డారనీ వివరించారు. అందులో 1,70,205 మందికి ట్రైనింగ్ ఇవ్వబడిందని చెప్పారు. 43,068 మందికి రుణాల మంజూరు, 66,738 మందికి పనిముట్లు అందజేసినట్లు వెల్లడించారు.

# కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ముందు చూపుతో నుడా అభివృద్ధి : నుడా వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఎంతో రాజకీయ అనుభవం కల్గిన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుడా అభివృద్ధి చెందిందని వైస్ చైర్మన్ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు.. ఈ ఏడాది కాలంలో ఆయన చేసిన అభివృద్ధి.. ఆయన ఆలోచనలు భవిష్యత్తు తరాల వారికి ఆదర్శం అన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందరరేగా నుడా కార్యాలయంలో కేక్ కట్ చేసి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి అందరూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్, జేసీ మాట్లాడారు. రాజకీయ నేతగా కాకుండా కుటుంబ సభ్యులులాగా కోటంరెడ్డి సిబ్బందితో ఉంటారని అన్నారు. ఎదుటి వారిని నొప్పించకుండా సిబ్బంది చేత పనులు చేయిస్తారని అన్నారు. అలాంటి వారి దగ్గర పని చేసేందుకు ఉద్యోగులు ఇష్టపడతారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన సహకారంతో నుడాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం కోటంరెడ్డి మాట్లాడారు. ప్రజలకు సేవ చెయ్యడమంటే తనకు ఇష్టం అన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, బాలకృష్ణ, మంత్రి నారాయణ సహకారంతో తనకు నుడా పదవి వచ్చిందన్నారు. గతంలో తాను ప్రారంభించిన ఎన్నో పనులను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చెయ్యడం ఎంతో బాధించిందన్నారు. మళ్ళీ రెండోసారి పదవి రాగానే వాటిని పూర్తి చేస్తున్నామన్నారు. నుడాలో వైస్ ఛైర్మన్ దగ్గర నుంచి ఉద్యోగులు దాకా అందరూ కష్టపడి పని చేస్తున్నారని వ్యాఖ్యానించారు. నెల్లూరు జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా కోటంరెడ్డిలాగా ఇంకెవ్వరూ అభివృద్ధి చేయలేరని చెప్పుకునేలా డెవలప్మెంట్ చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డినీ ఉద్యోగులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పెంచలరెడ్డి, ఏవో, తదితరులు ఉన్నారు.

# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో కౌన్సిల్ సర్వసభ్య సమావేశం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎక్స్ అఫీషియో సభ్యులు, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్‌గా ఉన్న పొట్లూరు స్రవంతి ఈనెల 14వ తేదీన వ్యక్తిగత కారణాలవల్ల పదవికి రాజీనామా చేసి పత్రాన్ని జిల్లా కలెక్టర్ వారికి తన ప్రతినిధుల ద్వారా అందజేశారని తెలిపారు. తదుపరి చేపట్టవలసిన చర్యలపై కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం జరుపుకునేందుకు ఏర్పాటు చేయాలని సూచిస్తూ నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్‌కు జిల్లా కలెక్టర్ ఆదేశించారని వివరించారు. కావున నేడు ఏర్పాటుచేసిన అత్యవసర సర్వసభ్య సమావేశంలో పొట్లూరు స్రవంతి రాజీనామాను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించిందని రూప్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఇంచార్జ్ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన రూప్ కుమార్ యాదవ్‌ను



ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీమా పథకాలపై అవగాహన అవసరం : పోస్ట్ మాస్టర్ జనరల్ వి.ఎస్.జయశంకర్




**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ ప్రజలకు బీమా పథకాలపై అవగాహన కల్పించేందుకు 'బీమా సంకల్ప్ 2.0' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విశాఖపట్టణం రీజియన్ పోస్ట్ మాష్టారు జనరల్ వి.ఎస్. జయశంకర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో తపాలా సేవలతో పాటు బీమా పథ కాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తామన్నారు. విజయనగరం లోని జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో గురువారం జరిగిన బీమా సంకల్ప్ మేళాలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ నెలలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించిన విజయనగరం డివిజన్ అధికారులు, ఉద్యోగులను అభినందించారు. 46 మందికి ప్రశం సాపత్రాలు, బహుమతులు అందజేశారు.

గజపతినగరం సబ్ డివిజన్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పోస్టల్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర అవార్డ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డివిజన్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్, సహాయ సూపరింటెండెంట్లు జి.వి.రమణారావు, టి.సుందరనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణ, గృహనిర్మాణంలో గణనీయ ప్రగతి

## - ఆర్థికాభివృద్ధి రేటులో జిల్లాకు 8వ స్థానం - మున్సిపల్ సేవల్లో భేష్ : జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డికి ప్రశంసలు





**విజయనగరం, (రాజధాని వార్తలు):** అభివృద్ధి రేటులో విజయనగరం జిల్లా గణనీయమైన ప్రగతిని సాధించింది. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమల్లో, ప్రజలకు సకాలంలో సక్రమంగా సేవలను అందించడంలో కూడా మెరుగైన పనితీరు కనపర్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నుంచి అభినందనలు దక్కాయి. ముఖ్యంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ, పేదలకు గృహనిర్మాణంలో కూడా జిల్లా ప్రశంసలను అందుకుంది. వివిధ కార్యక్రమాల అమలుపై తరచూ ప్రభుత్వం నిర్వహించే ఐవిఆర్ఎస్ సర్వేలో 69.14 శాతం సానుకూలత వ్యక్తం కావడంతో, జిల్లాకు మెరుగైన స్థానం దక్కింది. ప్రభుత్వం రెండు రోజులపాటు రాష్ట్ర రాజధానిలో కలెక్టర్స్‌తో ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాల్లో జిల్లా ప్రగతికి అభినందనలు దక్కాయి. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి నిరంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలను నిర్వహించడం, వచ్చిన కొద్ది నెలల్లోనే ప్రభుత్వ కార్యక్రమాలను పరుగులు పెట్టించడంతో, అభివృద్ధి రేటులో జిల్లాకు రాష్ట్రంలోనే 8వ స్థానం దక్కింది. ఈ అర్ధసంవత్సరంలో మన జిడిపి వృద్ధి రేటు గణనీయంగా పెరిగింది. అదేవిధంగా వచ్చే అర్ధసంవత్సరంలో, రాష్ట్రంలో 80 శాతం ఆదాయాన్ని ఇచ్చే జిల్లాల్లో విజయనగరం జిల్లాకు కూడా చోటు దక్కనుండటం మన ప్రగతికి తార్కాణంగా చెప్పవచ్చు. స్వర్ణాంధ్ర పది సూత్రాల్లో భాగంగా, నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి, వారి ఉపాధి అవకాశాలను మెరుగు పర్చేందుకు చేపట్టిన నైపుణ్య శిక్షణా కార్యక్రమాల్లో రాష్ట్రంలోనే 3వ స్థానం దక్కడం విశేషం. తరచూ జాబ్ మేళాలను నిర్వహిస్తూ యువతకు ఉద్యోగావశాలను కల్పిస్తున్నారు. పేదలకు గూడు కల్పించే గృహనిర్మాణ పథకం పిఎంఏవై అమల్లో జిల్లాకు నాల్గవ స్థానం దక్కింది. జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి పిజిఆర్ఎస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టడం, ప్రతీవారం సమీక్షలు నిర్వహిస్తుండటంతో, వ్యక్తిగత ఫిర్యాదులకు సంబంధించి ప్రజలనుంచి 97 శాతం సానుకూల అభిప్రాయం వ్యక్తమయ్యింది. అదేవిధంగా సామాజిక ఫిర్యాదులకు సంబంధించి 100 శాతం సానుకూలత వ్యక్తం కావడం చెప్పుకోదగ్గ విశేషం. అదేవిధంగా పురపాలక సేవల్లో కూడా మన జిల్లాకు అభినందనలు దక్కాయి. ట్రేడ్ లైసెన్సుల జారీలో, బిపిఎస్‌లో మంచి ఫలితాలు కనిపించాయి. ఇదే ప్రగతిని కొనసాగించడంతోపాటు, మిగిలిన రంగాలపై కూడా దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా సిఎం సూచించారు.

# ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగానికి భారీ ప్రోత్సాహం

## - అనంతపురం, విజయనగరంలలో రెండు కొత్త ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రాలకు కేంద్రం ఆమోదం : రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వృద్ధికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తూ, ఎంఎస్ఎంఈ సంస్థలను ప్రోత్సహించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన రాష్ట్ర ప్రతిష్టాత్మక కార్యక్రమం "ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త"కు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రాల ఏర్పాటు కోసం భారత ప్రభుత్వం అనంతపురం, విజయనగరంలో ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. తమ మంత్రిత్వ శాఖకు ఒక ప్రతిపాదనను పంపి సంబంధిత మంత్రి, అధికారులకు ఎంఎస్ఎంఈ విభాగానికి మార్గనిర్దేశం చేయడం కోసం తాము చేసిన నిరంతర ప్రయత్నాలు, భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖతో ఆయన జరిపిన సంప్రదింపుల ఫలితంగా, మంగళవారం అనంతపురం, విజయనగరంలో రెండు ఎంఎస్ఎంఈ విస్తరణ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు. ఈ విస్తరణ కేంద్రాల ఏర్పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఎంఎస్ఎంఈ అభివృద్ధికి బాటలు వేస్తాయని, ఈ కేంద్రాలు సాంకేతిక సహాయం, నైపుణ్యాభివృద్ధి, ఇంక్యుబేషన్ మరియు కన్సల్టెన్సీ సేవలు వంటి సమగ్ర మద్దతును అందించడం ద్వారా ఎంఎస్ఎంఈ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తాయని తెలియజేశారు. కొత్త సంస్థల ఏర్పాటును ప్రోత్సహించి, స్థానిక ఉపాధిని కూడా సృష్టిస్తాయని తెలిపారు. ఈ చొరవ స్వర్ణ ఆంధ్ర @ 2047 యొక్క విస్తృత దార్శనికతకు అనుగుణంగా ఉందని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు. ఔత్సాహిక పెట్టుబడిదారులకు సరసమైన ధరలకు భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక ఎంఎస్ఎంఈ పార్కు అభివృద్ధిని వేగవంతం చేస్తోందని తెలిపారు. ఆవిష్కరణ & రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్టార్టప్‌లు, హై-టెక్ సంస్థల సంస్కృతిని పెంపొందించడానికి సహకరిస్తోందని అన్నారు. ఈ చొరవ రాష్ట్రాన్ని ఆవిష్కరణలకు ప్రధాన గమ్యస్థానంగా మార్చడం, గ్రామీణ ఆవిష్కర్తలను ప్రపంచ స్థాయి మార్గదర్శకత్వం మరియు మార్కెట్లతో అనుసంధానించడం లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు. కొత్త విస్తరణ కేంద్రాలు విశాఖపట్నంలోని ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ మార్గదర్శకత్వంలో పనిచేస్తాయని, హై-ఎండ్ స్కిల్లింగ్: క్యాడ్ /క్యాం, సిమ్యులేటర్లు మరియు వర్చువల్ తరగతి గదులలో శిక్షణ అందించటం జరుగుతుందని మంత్రి తెలిపారు. స్థానిక పరిశ్రమలకు అధునాతన యంత్రాలకు అనుసంధానం చేసే అవకాశం కలుగుతుందన్నారు.

# ఉపాధ్యాయుల ఉదారత...అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండల ఉపాధ్యాయులు తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. పత్రికల్లో వచ్చిన పాపం పసివాళ్లు అనే కథనానికి స్పందించారు. మండల ఉపాధ్యాయ బృందమంతా ఏకమై తోచినంత సహాయం చేశారు . జామి మండలం జన్నీవలస గ్రామానికి చెందిన మైలపల్లి విజయ్, మైలపల్లి గౌతమ్, రామయ్యపాలెం కొత్తూరునకు చెందిన మాతా గౌతమ్ ముగ్గురు అనాధ పిల్లలు. జామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నారు. గురువారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఈ ముగ్గురు అనాధ విద్యార్థులకు 20 రూపాయల నగదు, ఒక నెలకు సరిపడా కిరాణా సామాగ్రి, వంట దినుసులు, బట్టలు ఎంఈఓలు ఎస్. విమలమ్మ, బి.సాయి చక్రధర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యం

## - డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణి




**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మహిళా సాధికారతోనే అభివృద్ధి సాధ్యం అని వెలుగు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణి అన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏ.పి.ఎం పి.నారాయణ రావు ఆధ్వర్యంలో విజన్ బిల్డింగ్ -2 పై మూడోరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆధిగమించాడానికి అవసరమైన చిన్న చిన్న కథలు, పాటలు రూపంలో శిక్షణ జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో ఉన్న వనరులు, లేని వసతులను గుర్తించి, వాటికి అవసరమైన ప్రణాళికలు తయారు చేసి మండల సమాఖ్యకు సమర్పించాలని సూచించారు. వాటి ఆధారంగా, గ్రామ మండల సమాఖ్యలను ఆదర్శవంతంగా తయారు చేయుటకు అవకాశంఉంటుందన్నారు. గ్రామ సంఘాలు, మండల సమాఖ్యలు అభివృద్ధి పథంలో నడిపించుటకు సంఘ సభ్యులు మంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థాగత నిర్మాణం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎ.చిరంజీవి, డిపిఎం పెన్నస్లు రవి, ఏపీఎంలు విశ్వేశ్వరరావు, శేషగిరిరావు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలి

## గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపాలి - భద్రాచలం ప్రశాంతతను కాపాడుకుందాం - సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన

**భద్రాచలం, (రాజధాని వార్తలు):** అసాంఘిక శక్తుల పట్ల ప్రభుత్వం, పోలీసులు నిర్లక్ష్య వైఖరి విడనాడాలని, గంజాయి మాఫియాపై ఉక్కు పాదం మోపాలని భద్రాచలం పట్టణ ప్రశాంతతను కాపాడుకుందాం అని కోరుతూ సిపిఎం, ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భద్రాచలం పట్టణంలో బుధవారం జరిగిన హత్యాకాండను నిరసిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ భద్రాచలం పట్టణంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా ప్రభుత్వం పోలీసులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు డిమాండ్ చేశారు. ఇంకా వారు మాట్లాడుతూ దక్షిణాయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం భద్రాచలం పట్టణంలో గత 4 నెలల కాలంలో రెండు హత్యలు జరగడం, గంజాయి మత్తులో అసాంఘిక శక్తులు ప్రాబల్యం పెరుగుతుండడం దారుణమని అన్నారు. కొద్దిమంది రాజకీయ నేతల అండదండలతో చెలరేగిపోతున్న రౌడీ ముఠాలను అణచివేయడంలో ప్రభుత్వం, పోలీసు శాఖ వైఫల్యం చెందాయని విమర్శించారు. గతంలో భద్రాచలం పట్టణంలో ఎన్నడూ ఈ సంస్కృతి లేదని గత సంవత్సర కాలంగా ఈ రౌడీ మూకలు సంఘ వ్యతిరేక శక్తుల దాడులు పెరుగుతున్నాయని అన్నారు. సిపిఎం ప్రజా ప్రతినిధులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలు ఉన్న కాలంలో ఇలాంటి శక్తులకు స్థానం లేకుండా కృషి చేశారని గుర్తు చేశారు. సిపిఎం



బలంగా ఉన్న కాలంలో యువత అభ్యుదయం భావాల వైపు, సన్మార్గంలో నడిచారని నేడు సిపిఎం బలహీనపడుతున్న కాలంలో సంఘ వ్యతిరేక శక్తుల ప్రాబల్యం పెరుగుతుందని అన్నారు. సంఘ వ్యతిరేక శక్తులకు, అరాచక శక్తులకు భద్రాచలం పట్టణంలో స్థానం ఇవ్వవద్దని, భద్రాచలం పట్టణం ప్రశాంతతను కాపాడుకుందాం అని అన్నారు. బుధవారం హత్యకు గురైన సబ్జా రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి ఎన్ నాగరాజు జీవనజ్యోతి కోరాడ శ్రీనివాస్ అజయ్ కుమార్ కుంజా శ్రీనివాస్ ఐద్వా నాయకులు గౌతమి, సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వేమిరెడ్డి కృషితో జిల్లాకు కొత్తగా 10 టవర్స్ మంజూరు

## - నెట్వర్క్ లేని గ్రామాల్లో బలోపేతం కానున్న టెలికాం సేవలు

## - ఎంపీకి ధన్యవాదాలు తెలియజేస్తున్న ఆయా గ్రామ ప్రజలు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, టెలికం అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో నెల్లూరు జిల్లాకు కొత్తగా 10 బిఎస్ఎన్ఎల్ 4జి టవర్స్ మంజూరు అయ్యాయి. ఈ మేరకు గురువారం కేంద్ర టెలికాం శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశాలిచ్చారు. ఇటీవల నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ లేని కారణంగా ఆయా గ్రామాల్లో ప్రస్తుతం మొబైల్ సేవలు అందుబాటులో లేవని కేంద్ర టెలికాం, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకొచ్చారు. టవర్స్ ఏర్పాటుతో ఇ-గవర్నమెంట్ సేవల పంపిణీ, ఆన్‌లైన్ విద్య, డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా ఆర్థిక చేరిక, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలు మరియు మొబైల్ కనెక్టివిటీపై ఆధారపడిన ఇతర ముఖ్యమైన సేవలను మెరుగుపరచవచ్చని వివరించారు. టవర్ల పరిధిలో లేని గ్రామాల్లో మొబైల్ టవర్లను ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి మేరకు జిల్లాలో కొత్తగా 10 టవర్లను సంబంధిత శాఖ మంజూరు చేసింది. ఆత్మకూరు నియోజక వర్గంలోని అనుమసముద్రంపేట మండలం చౌట భీమవరం, అనంతసాగరం మండలం వరికుంటపాడు, మర్రిపాడు మండలం చిలకపాడులో టవర్ మంజూరు అయ్యింది. ఇక కందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలెం మండలంలోని ప్రముఖ దేవాలయం మాలకొండకు టవర్ మంజూరు చేశారు. కావలి నియోజకవర్గం దగదర్తి మండలం దుండిగం గ్రామానికి టవర్ మంజూరు అయ్యింది.



ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలం మహమ్మదపురం, విరువూరు, సీతారామపురం మండలం వేంపల్లి తోక, కొండాపురం మండలం వెలిగండ్ల, దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామాలకు టవర్స్ మంజూరు చేశారు. టవర్స్ మంజూరుతో ఆయా గ్రామాల ప్రజలు, స్తానిక ప్రజా ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో తమకు ఇక నెట్వర్క్ సమస్యలు తొలగనున్నాయని హర్షం వెలిబుచ్చుతున్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# టీడీపీ జిల్లా అధ్యక్షునికి అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు





**ముమ్మిడివరం, (రాజధాని వార్తలు):** డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధ్యక్షునిగా గుత్తుల సాయిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నియమించడంతో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా నలుమూలల నుండి టిడిపి కార్యకర్తలు అభిమానులు ముమ్మిడివరం నియోజకవర్గం గాడి లంక గ్రామం గుత్తుల సాయి స్వగృహానికి వెళ్లి నేరుగా అభినందనలు తెలుపుతున్నారు. కొత్తపేట నుండి టిడిపి సీనియర్ నాయకులు గుబ్బల మూర్తి తదితరులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన గుత్తుల సాయికి పదవి కేటాయించడం పట్ల బీసీ సామాజిక వర్గాలలో ఆనందం చోటుచేసుకుందని ఈ సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు గుబ్బల మూర్తి కృతజ్ఞతలు తెలియజేశారు.

గుబ్బల మూర్తితో పాటు గుబ్బల వెంకటరమణ, దాట్ల బాబు గుబ్బల సుబ్రహ్మణ్యం కుడుపూడి శ్రీనివాస్ గుబ్బల నాగరాజు తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర నాగవంశం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన డొకర రమణ





**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్ర రాష్ట్ర నాగవంశం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా విశాఖపట్నంకి చెందిన డొకర రమణ పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన నాగవంశం కులాన్ని బిసి–డి నుండి బి–ఏ జాబితాలోకి చేర్చేందుకు చైర్మన్‌తో డైరెక్టర్లతో నాగ వంశీకుల డెవలప్మెంట్ కోసం తన వంతు కృషి చేస్తానని నాకు ఇంత గౌరవాన్ని ఇచ్చిన నారా చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి నారా లోకేష్‌కి అదేవిధంగా నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎర్రిబోతు రమణరావుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు జయప్రదం చేయండి

**తగరపువలస, (రాజధాని వార్తలు):** సిఐటియు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో తగరపువలస, భీమిలి, ఆనందపురం ప్రాంతాల్లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ బైక్ ర్యాలీని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ఈ తరుణంలో సిఐటియు అఖిలభారత మహాసభలో విశాఖపట్నంలో కార్మిక వర్గానికి మంచి తరుణమని, రాబోయే మూడేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల్ని ఎలా ఎదుర్కోవాలో కార్యక్రమం రూపొందించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకుని ఉద్యమ పోరాటాలను రూపొందించుకోవాల్సిన అవసరం ఈ మహాసభల ద్వారా ఉందని అన్నారు. సిఐటియు భీమిలి జోన్ కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ని వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని, అ సంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, కనీస వేతనాలు 26,000 చెల్లించాలని, స్కీం




వర్కర్లు అందర్నీ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. 4వ తేదీని జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు.

# ఘనంగా అరట్లకట్టలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్

**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం అరట్లకట్ట జిల్లా మెమోరియల్ ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం పి. శ్రీనివాస్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌కు ముఖ్య అతిథులుగా ఎంఈఓలు కె.బుల్లి కృష్ణవేణి, పి. సత్యనారాయణ హాజరై, విద్యార్థులను అభినందించారు. కరప మండలంలోని 13 హైస్కూళ్లకు చెందిన ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్న సైన్స్ ఫెయిర్‌లో మొత్తం 7 విభాగాల్లో 84 ఎగ్జిబిట్లు ప్రదర్శించగా, విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు అందరి ప్రశంసలు పొందాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్తులో శాస్త్రసాంకేతిక రంగాల్లో రాణించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరప మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురళి, కరప మండలం డీసీ చైర్మన్ పి.సి. సత్యనారాయణ, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ చిన్నబాబు, జనసేన గ్రామ అధ్యక్షులు బత్తుల సతీష్, సొసైటీ అధ్యక్షులు గంట వీరన్న చౌదరి, యరమాటి మార్కండేయులు, గొడ్డటిపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు వీరంరెడ్డి ముత్యాలరావు, జనసేన పార్టీ నాయకులు దేవిశెట్టి చంద్రశేఖర్, చోడబత్తుల మణికంఠ, వైస్ చైర్మన్ సమ్మింగి చంద్ర, కమిటీ సభ్యులు వాసంశెట్టి ప్రసాద్, కూటమి నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan